


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 199 | శనివారం 25- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ నిరసనలో పాల్గొననున్న మమతా



## ఇప్పుడు మౌనం వహిస్తే..మరెప్పుడూ ప్రశ్నించలేం



**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు వెనక్కి తగ్గం**

**విద్యార్థుల భవిష్యత్ కోసమే తమ ఆందోళన**

**కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడి**

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ తమ ఆందోళనలు కొనసాగుతాయని కాక్రోచ్ జనతా పార్టీ స్పష్టం చేసింది. అదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపింది. గతంలో తమకు ఆందోళనలు చేసిన నేపథ్యం ఏమీ లేదని.. విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం కొనసాగిస్తున్నామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు.




# విద్యార్థుల భవిష్యత్తుకు తల్లులే భరోసా

**రంపచోడవరంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి**

**'డ్రగ్స్ వద్దు బ్రో' హ్యాండ్‌బుక్, 'బడి కోసం' దోనర్ వెబ్ పోర్టల్ ఆవిష్కరణ**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడి**

**గత ప్రభుత్వ అప్పులను తీరుస్తూనే సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తున్నామని స్పష్టీకరణ**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మార్కులు తగ్గితే, అది విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు మార్కులు తగ్గినట్లేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించారని, విద్యారంగంపై ఆయనకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావాలన్న తపనతో ఆయన పనిచేస్తున్నారని, ఇప్పటికే ప్రభుత్వ స్కూళ్లలో కనిపిస్తున్న మార్పులు చూస్తుంటే ఆనందంగా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన 'మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్' (గ్రూవీ) సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "కొత్త జిల్లా ఏర్పాటయ్యాక తొలిసారి ఇక్కడికి వచ్చాను. ఇవాళ నేను కూడా టీచర్‌ను అయ్యాను, నేర్చుకోవడానికి విద్యార్థిని అయ్యాను, తల్లిదండ్రులకు చెప్పడానికి మెంటర్‌గా మారాను" అని అన్నారు. పిల్లల భవిష్యత్తు బాధ్యతను తల్లిదండ్రులిద్దరూ తీసుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పులు ప్రారంభమయ్యాయని, దీని ఫలితంగానే ప్రైవేట్ పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని, ఇదే ప్రభుత్వ స్కూళ్ల సత్తా అని గర్వంగా

## జంతర్ మంతర్ ఆందోళనకు దూరంగా ఉండాలి



**విద్యార్థులకు ఢిల్లీ యూనివర్సిటీ అడ్వయిజరీ జారీ**

**యూనివర్సిటీల తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ**

జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న సీజేపీ నిరసనలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఢిల్లీ విశ్వవిద్యాలయం జారీ చేసిన అడ్వైజరీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించడం అంగీకారయోగ్యం కాదని మండిపడ్డారు. విద్యార్థుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్న వారే భవిష్యత్తులో జవాబుదారీగా నిలవాల్సి వస్తుందని రాహుల్ హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించే హక్కు మీకెవరిచ్చారంటూ ప్రశ్నించారు. సమయం వచ్చినప్పుడు దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఢిల్లీ వర్సిటీని ఎంపీ రాహుల్ గాంధీ హెచ్చరించారు. కాగా, నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో

# విద్యార్థుల నిరసనలపై ప్రభుత్వ తీరు గర్హనీయం



**మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి సోనియా**

**వైఫల్యాలను ఏకరవు పెడుతూ ప్రకటన విడుదల**

# కాక్రోచ్ ఆందోళనలకు బిఆర్ఎస్ సంఘీభావం



**కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే**

**ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్**

# పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు



**మంగళగిరి వద్ద స్వాగతించిన డిప్యూటి సిఎం**

పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల

## రహదారిపై విరిగిపడ్డ కొండచరియలు

**కారుమీద పడడంతో 13 మంది దుర్మరణం**



హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లా గిరిజన ప్రాంతం పాంగిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కిలాడ్-ఉదయ్‌పూర్ రహదారిపై కడు నాలా సమీపంలో వెళ్తున్న టాటా సుమో వాహనంపై అకస్మాత్తుగా కొండ చరియలు విరిగిపడ్డాయి. భారీగా మట్టితో వాహనం పూర్తిగా కూరుకుపోవడంతో అక్కడికక్కడే 13 మంది మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందినట్లు భర్మోర్-పాంగా ఎమ్మెల్యే డాక్టర్ జనక్ రాజ్ ధ్రువీకరించారు. ఘటన అనంతరం జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని

# పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

**రాష్ట్ర అభివృద్ధి కోసమే పవన్ పార్టీ ఏర్పాటు**




జనసేన పార్టీ బలోపేతం కోసం ఎంతోమంది పని చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర హితం కోసం కూటమి ధర్మానికి కట్టుబడి అందరూ కలిసి పని చేశారని చెప్పారు. జనసేన.. ఏనాడు స్వార్థ రాజకీయాలను ప్రోత్సహించలేదని.. ఆ ఆలోచన కూడా చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పని చేసే వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అంతా కలిసి కట్టుగా ఉండటం వల్లే

**ఎపిని విభజించి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారు**

**పార్టీలో గ్రూపులు లేవు..ఉన్నదంతతా పవన్ కళ్యాణ్ గ్రూపు మాత్రమే**

**స్వార్థ రాజకీయాలకు జనసేన దూరం...అలాంటివి ప్రోత్సహించదు**

**కార్యకర్తలే మన పత్రికలు, ఛానళ్లు కూడా**

**విజయవాడ జనసేన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో నాదెండ్ల మనోహర్**

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం..



**10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?**

**పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం**

**దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు**

**నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం

## కాక్రోచ్ ఆందోళనలకు బిఆర్ఎస్ సంఘీభావం

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్చిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి.గురువారం సాయంత్రమే పార్వతీపురం జిల్లాకు తరలించేందుకు ముసలిమడుగు క్యాంపు నుంచి రెండు కుంకీ ఏనుగులను అటవీ శాఖ అధికారులు లారీల్లో ఎక్కించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఏనుగుల తరలింపును చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కొనసాగుతున్న ఏనుగుల దాడులను నియంత్రించేందుకు గుచ్చిమి వద్ద ప్రత్యేక ఎలిఫెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ ఎలిఫెంట్ క్యాంపు ఆగస్టు 12న ఏనుగుల దినోత్సవం సందర్భంగా అధికారికంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అటవీ శాఖ అధికారి చలపతిరావు తెలిపారు. పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కంట్రోల్ చేసే నేర్పు వీటికి ఉందన్నారు. పలు సందర్భాల్లో వీటి పని తీరుతో పంటలను కాపాడాయని చెప్పుకొచ్చారు. గతంలోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కర్ణాటక ప్రభుత్వంతో ఈ కుంకీ ఏనుగులపై ఒప్పందం చేసుకున్నారని అన్నారు. 16 నెలల అభిమన్యుని ఏపీకి కర్ణాటక ప్రభుత్వం కానుకగా ఇచ్చిందన్నారు. ఇప్పుడు జయంత్, అభిమన్యుల ద్వారా మన్యం ప్రాంతంలో కూడా ఏనుగుల గుంపును నిలువరిస్తామని తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రజలకు, పొలాలకు రక్షణగా కుంకీ ఏనుగులు నిలుస్తాయని చలపతిరావు వెల్లడించారు.

## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం..

వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్-యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

## విద్యార్థుల ప్రగతికి తల్లిదండ్రుల పర్యవేక్షణే కీలకం: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

**వెలుగోడు జులై 24 (నంది పత్రిక):** వెలుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 4.0' ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**ప్రసంగ ముఖ్యాంశాలు:** తల్లిదండ్రుల పాత్ర: విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని, నిరంతరం పిల్లల చదువు, క్రమశిక్షణపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులకు పిలుపు: పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని, సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పథకాలు & యాప్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, 'తల్లికి వందనం' పథకాల గురించి వివరించారు. పిల్లల హాజరు, మార్కులు, ప్రగతిని తెలుసుకునేందుకు 'లీప్ యాప్' ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న ఆదర్శ తల్లిదండ్రులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, ఎంఈఓ బ్రహ్మం నాయక్, హెచ్ఎం మాలిక్ ఖాన్, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## విద్యార్థుల భవిష్యత్తుకు తల్లులే భరోసా

ప్రకటించారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు మట్టిలో మాణిక్యాలని, వారికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

**'బడి కోసం' పోర్టల్ ఆవిష్కరణ.. వెల్లువెత్తిన విరాళాలు** ఈ కార్యక్రమంలో భాగంగా, పాఠశాల విద్యాశాఖ రూపొందించిన 'డ్రగ్స్ వద్దు బ్రో' హ్యాండ్‌బుక్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన 'బడి కోసం' డోనర్ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. పోర్టల్ ప్రారంభించిన వెంటనే రంపచోడవరం హైస్కూల్‌కు మీ-సేవ ఆపరేటర్ చిట్టిబోయిన ఉదయ్ కుమార్ లక్ష రూపాయల విరాళం ప్రకటించగా, నెల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు పారిశ్రామికవేత్త పూర్ణచంద్రరావు రూ.4 కోట్లు విరాళం ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు నింపింది.

**ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ పాలన** రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, మనసుంది కాబట్టే 'తల్లికి వందనం' వంటి పథకాలను అమలు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వ ఆస్తులను సైతం తాకట్టు పెట్టిందని విమర్శించారు. తాము ఆ ఆస్తులను విడిపిస్తూ, అధిక వడ్డీల భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నుంచి, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన ఠంఛనుగా జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని గుర్తుచేశారు. ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే, సంక్షేమం-అభివృద్ధిని సమన్వయం చేస్తున్నామన్నారు.

**ఉపాధ్యాయుల సంక్షేమం, యువతకు భవిష్యత్** ఉపాధ్యాయులకు సముచిత గౌరవం ఇస్తున్నామని, పారదర్శక కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని గత ప్రభుత్వానికి భిన్నంగా, తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని పూర్తిచేశామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నియమితులైన కొత్త ఉపాధ్యాయులను అభినందించారు. విశాఖకు గూగుల్ వంటి సంస్థలను తీసుకువస్తున్నామని, ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే, రాష్ట్రంలోనే పెద్ద ఉద్యోగాలు కల్పించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. అనంతరం గంజాయి సాగును నిర్మూలించి ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తామని, జీవో నెంబర్-3పై చర్చించి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇప్పుడు మౌనం వహిస్తే..మరెప్పుడూ ప్రశ్నించలేం

విద్యా వ్యవస్థ నాశనమైనందుకు దేశంలో యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. అందుకే కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులకు భయపడి ప్రశ్నించకపోతే భవిష్యత్తు ఉండదని.. ఇప్పుడు మౌనం వహిస్తే, దేశం ఇంకెప్పటికీ ముందుకు సాగదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగు తున్నాయని.. ప్రజల మద్దతును ఎప్పటికీ మరిచిపోబోమని దీప్కే పేర్కొన్నారు. యువత మద్దతుతోనే ఇన్ని రోజులు జంతర్‌మంతర్ వద్ద నిరసనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. చర్చల కోసం తాము కేంద్రమంత్రి జేపీనడ్డా నివాసానికి వెళ్లబోమని.. జంతర్‌మంతర్ వద్దే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో చర్చలు తటస్థ వేదికపైనే జరుగుతాయని స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తప్పించడమే.. ఈ విషయంలో తీసుకునే కఠిన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల దమనకాండను ఖండించారు. సీజేపీ నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్దకు వేల సంఖ్యలో యువకులు చేరుకుంటున్నారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున భద్రతాబలగాలను మోహరించారు.

## జంతర్ మంతర్ ఆందోళనకు దూరంగా ఉండాలి

జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులకు భద్రతా సూచనలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జంతర్‌మంతర్‌లో నిరసనలు కఠిన నియంత్రణలో ఉంటాయని పేర్కొంది. చట్టవిరుద్ధంగా నిర్వహించే సభలు, ఆందోళనల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి రావచ్చని హెచ్చరించింది. అలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల వ్యక్తిగత భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు విద్యాభ్యాసం, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపింది. అందువల్ల విద్యార్థులు జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలకు దూరంగా ఉండి, తమ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. సోషల్ మీడియాలో తప్పుడు, తప్పుదోవ పట్టించే సమాచారం విస్తృతంగా ప్రచారం అవుతోందని డీయూ పేర్కొంది. ఎలాంటి సమాచారాన్నైనా విశ్వసించి, ఇతరులతో పంచుకునే ముందు నిజానిజాలు నిర్ధారించుకోవాలని విద్యార్థులకు సూచించింది. ఈ క్రమంలో నీట్ లీక్‌పై సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతోన్న ఆందోళనలకు దూరంగా ఉండాలని పలు యూనివర్సిటీలు విద్యార్థులను హెచ్చరించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతోన్న తప్పులను ప్రశ్నించడానికి.. విద్యార్థులు తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుంటున్నారన్నారు. వారిని ఆందోళనల్లో పాల్గొన వద్దని హెచ్చరించడానికి మీకెంత ధైర్యం అంటూ మండిపడ్డారు. సమయం వచ్చినప్పుడు ఇలాంటి చర్యలకు ఆయా విశ్వవిద్యాలయాలు జవాబుదారీగా ఉండాల్సి ఉంటుందన్నారు. జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని.. అందువల్ల ఎవరూ ఆ ప్రాంతానికి వెళ్లొద్దని ఢిల్లీ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీ, ఐఐటీ మద్రాస్ సహా పలు విద్యాసంస్థలు తమ విద్యార్థులకు సూచించాయి. సోషల్ మీడియాలో కూడా నిరసనలకు సంబంధించి ఎలాంటి పోస్టులు చేయొద్దని కోరాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపాయి. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ స్పందించారు. విశ్వవిద్యాలయాలు ఇచ్చిన సర్క్యులర్‌పై పలువురు ప్రముఖులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఢిల్లీ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా.. పార్లమెంట్ సభ్యుడిగా డీయూ విడుదల చేసిన ఈ ప్రకటనను ఖండిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద ప్రదర్శనలు చట్టవిరుద్ధమని ఎవరు ప్రకటించారు. ఇలాంటి విషయాల్లో తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఎంపీ దీపేందర్ హుడా తెలిపారు. విద్యార్థుల గొంతులను అణచివేస్తే వారి భద్రత మరింత ప్రమాదంలో పడుతుంది. మనకు నిజంగా వారి భవిష్యత్తుపై ఆందోళన ఉంటే.. మౌనంగా ఉండకుండా విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులకు మద్దతు ఇవ్వాలని నటి, చిత్రనిర్మాత పూజాభట్ అన్నారు.

# పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

ఈ ప్రస్థానం కొనసాగిస్తున్నామన్నారు. శుక్రవారం విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి ఏపీకి అవసరమైన నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. పవన్ కల్యాణ్ పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదని.. యువతను, మహిళలను చైతన్యపరిచేలా జనసేన పార్టీ తొలి అడుగులు వేసిందన్నారు. విజయవాడ నగరం ఉద్యమాల గడ్డ అని.. రాజకీయ చైతన్యానికి మరోపేరని మంత్రి అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవాడ నాయకులకు గుర్తింపు ఉండేదన్నారు. మూడు రాజధానులని వైసీపీ అధినేత జగన్ రెడ్డి ప్రకటిస్తే.. జనసేన ఉద్యమం చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన పార్టీ జనసేన అని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది భయపడ్డారని.. జనసేనలో వీర మహిళలు, జన సైనికులు ధైర్యంగా నిలబడ్డారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 34 స్థానాల్లో నిలబడ్డారని.. క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడిన తీరు ఆదర్శమని కొనియాడారు.పార్టీలో ఉన్న కార్యకర్తల మాట నాయకులు వినాలని.. ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరూ నోరు జారవద్దని, అనవసర రాద్ధాంతాలు చేయవద్దని సూచించారు. జనసేనలో మరో గ్రూపు లేదని... ఎవరైనా పవన్ కల్యాణ్ గ్రూపే అని చెప్పుకొచ్చారు. 'కూటమిలో మనం ఉన్నాం.. కలిసికట్టుగా పనిచేయాలి. అభిప్రాయబేధాలు ఉంటే కూర్చుని, చర్చించి పరిష్కరించుకోండి. జనసేన సభ్యత్వం నమోదులో కీలకంగా చాలా మంది పని చేశారు. జనవాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో జనవాణిని నిర్వహించాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. మనకు పత్రికలు, ఛానళ్లు లేవు.. కార్యకర్తలే మన మీడియా. పవన్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి' అంటూ పిలుపునిచ్చారు. నేడు పంచాయతీ రాజ్ శాఖను దేశంలోనే రెండో స్థానంలో పవన్ కల్యాణ్ నిలబెట్టారని మంత్రి తెలిపారు. విజయవాడలోని 64 డివిజన్లలో జనసేన బలోపేతం కావాలన్నారు. కేవలం బీఫాం తెచ్చుకుని నిలబడితే గెలుపు రాదని.. కూటమిలో ఉన్నాం కాబట్టి అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించారు. ఎక్కడ జనసేన సీట్లు తీసుకోవాలి, ఎక్కడ పోటీ చేయాలనేది అధినేత పవన్ కల్యాణ్ అంతిమంగా నిర్ణయిస్తారన్నారు. అన్ని ప్రాంతాల్లో త్వరలోనే జనసేనాని కమిటీలను ప్రకటిస్తారన్నారు. గతంలో జనసేనకు వచ్చిన ఓట్లు, సీట్లను పరిశీలించి.. కొత్త ప్రణాళికతో ముందుకు సాగాలని నేతలకు మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్దేశిరచారు.జనసేన పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు సొంతంగా పనిచేశారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర బాగు కోసం కూటమి విజయం సాధించాలని అందరం కలిసి పని చేశామని చెప్పారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం అంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మిత్రపక్ష పార్టీల నేతలను కలుపుకుని ముందుకు సాగాలని నేతలకు సూచించారు.పార్టీ కోసం పని చేసే వారిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ గుర్తించి ప్రోత్సహిస్తారని మంత్రి తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లేలా పని చేయాలని అన్నారు. జనసేన పార్టీ బలం పెంచుకోవడం ద్వారా ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు జనసేనలో ఎంతోమంది సామాన్య కార్యకర్తగా పని చేసి వివిధ హోదాలు సంపాదించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ వంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేలా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి పార్టీ విజయకేతనం ఎగురవేయాలని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే బొలిశెట్టి , సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, రావి సౌజన్యతో పాటు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# "రాష్ట్ర వ్యాప్తంగా 67. 4 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం .





## 10,120 కోట్ల నిధులను నేరుగా తల్లుల ఖాతాల్లో విడుదల ముఖ్యమంత్రి చంద్రబాబు కు హృదయపూర్వక ధన్యవాదములు ఎన్ .ఏం.డి.ఫిరోజ్'

**నంద్యాల సిటీ బ్యూరో జులై 24 ( నంది పత్రిక )**

నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ డే 4.0 కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఫిరోజ్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కూటమి ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67,47,190 మంది విద్యార్థులు, 42,70,000 మంది తల్లులు/సంరక్షకులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఒక్కో విద్యార్థికి ₹15,000 ఆర్థిక సహాయం అందించగా, అందులో ₹13,000 నేరుగా తల్లి లేదా సంరక్షకుల బ్యాంకు ఖాతాలో జమ చేసి, ₹2,000 పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ కోసం కేటాయించడం ద్వారా విద్యార్థుల సంక్షేమంతో పాటు ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను మరింత మెరుగుపరచే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చంద్రబాబు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తల్లితండ్రులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామచంద్ర రావు , యాళ్లూరు టీడీపీ నాయకులు వెంకట రెడ్డి , అడ్వకేట్ పిట్టల హనీఫ్, బాబు, బషీర్ అహ్మద్ షేక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల నిరసనలపై ప్రభుత్వ తీరు గర్హనీయం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు సోనియాగాంధీ ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో తీవ్రమైన వైఫల్యాలు వెలుగులోకి వచ్చినప్పటికీ సదరు కేంద్ర మంత్రి బాధ్యత వహించకుండా పదవిలో ఇంకా కొనసాగుతున్నారని సోనియా గాంధీ ధ్వజమెత్తారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 152 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని ప్రస్తావించారు. జాతీయ పరీక్షల నిర్వహణ వ్యవస్థలో లోపాలపై మోదీ ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతుల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహణను ఉంచడం వల్లే ఈ పరీక్షల విశ్వసనీయత దెబ్బతిందని ఆరోపించారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని కూడా సోనియా గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువతను దేశ భవిష్యత్తుగా చూడాల్సిందిపోయి దేశద్రోహులుగా చూస్తున్నారని ధ్వజమెత్తారు. జులై 20వ తేదీన విద్యార్థులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యవేక్షణలోనే జరిగిందని ఆరోపించారు. అలాగే మోదీ హయాంలో పాఠశాల విద్యకు 50 శాతం, ఉన్నత విద్యకు 33 శాతం మేర బ్జడెట్ తగ్గించారని సోనియా గాంధీ దుయ్యబట్టారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన సమయంలో మోదీ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సోనియాగాంధీ ఆగ్రహించారు.

## రహదారిపై విరిగిపడ్డ కొండచరియలు

రక్షణ చర్యలు చేపట్టాయి. వర్షాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాల నేపథ్యంలో పర్వత ప్రాంతాల్లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



# బండి ఆత్మకూరులో మౌలాలి స్వామి సరిగెత్తు






**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 24:** వరుణుడి రాకను ఆకాంక్షిస్తూ బండి ఆత్మకూరులో మౌలాలి స్వామి సరిగెత్తును నిర్వహించారు. ఈనెల 17వ తేదీన మౌలాలి స్వామి పెట్టెను గ్రామ పురవీధులలో మేళ తాళాల మధ్య ఊరేగింపు నిర్వహించి హుస్సేన్ షావలి దర్గా వద్ద ఫాతిహా కార్యక్రమాన్ని నిర్వహించి స్వామిని కొలువులో కూర్చోబెట్టారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురవక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైఎస్ఆర్ పార్టీ నంద్యాల జిల్లా మహిళా సంఘం అధ్యక్షులు రాజంరెడ్డి సుజాతమ్మ, వారి కుటుంబ సభ్యులు మౌలాలి స్వామి స రిగెత్తును నిర్వహించేందుకు పూనుకున్నారు. స్వామి కొలువు దీరిన నాటి నుండి రెండు రోజులపాటు వర్షం కురియడంతో దీనిని శుభసూచకంగా భావిస్తున్నారు. గురువారం రాత్రి తొమ్మిది గంటల నుండి మౌలాలి స్వామికి పూలదట్టిని సమర్పించేందుకుగాను భాజా భజంత్రీలు దప్పుల సందుల మధ్య ఊరేగింపుగా బయలుదేరారు. స్వామికి సమర్పించే పూలదట్టిని ప్రత్యేకంగా తయారు చేయించారు. గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో స్వామికి పూలదట్టి సమర్పించి అందంగా అలంకరించారు. సరిగెత్తు సందర్భంగా రాజంరెడ్డి సుజాతమ్మ, భారత్ గ్యాస్ ఎండి రాజం రెడ్డి మనోహర్ రెడ్డి, సువర్ణ, కుటుంబ సభ్యులు ప్రతాపరెడ్డి, మాధవి, తదితరులు రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌలాలి స్వామి ఆవరణములో ఏర్పాటుచేసిన నిప్పుల గుండంలో భక్తులు నడుస్తూ, స్వామిని స్తుతించారు. శుక్రవారం ఒంటిగంట ప్రాంతంలో స్వామి కొలువు నుండి బయటకు వచ్చి నిప్పుల గుండం నుండి ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం గ్రామంలోకి బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజించి స్వామి కృపకు పాత్రులయ్యారు.





# పత్తూరు ప్రాథమిక పాఠశాలలో 4వ మెగా పేరెంట్స్ మీటింగ్




**ఖాజీపేట: నంది పత్రిక ప్రతినిధి జూలై 24** ఖాజీపేట మండలంలోని పత్తూరు ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 4వ మెగా పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, అభ్యాస ఫలితాలు, హాజరు, క్రమశిక్షణ, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా హెడ్ టీచర్ జి. నూర్ జహాన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులో రాణించాలంటే తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలని, ప్రతిరోజూ పాఠశాలకు పంపాలని సూచించారు. పిల్లల విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుడు రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా సంస్కరణలు, సంక్షేమ పథకాలు, నాణ్యమైన బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల్లో క్రమశిక్షణ, మంచి అలవాట్లు, చదువుపై ఆసక్తి పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని తెలిపారు. సమావేశంలో తల్లిదండ్రులు తమ పిల్లల విద్యకు సంబంధించిన పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించగా ఉపాధ్యాయులు వాటిపై స్పందించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ టీచర్ జి. నూర్ జహాన్, ఉపాధ్యాయుడు రామమోహన్ రెడ్డి, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) సభ్యులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మెగా పేరెంట్స్ & టీచర్స్ మీటింగ్ కార్యక్రమం.







## ముఖ్య అతిథులుగా హాజరైన డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.

**బేతంచెర్ల జులై 24( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం గొరుమానుకొండ గ్రామ పరిధిలోని ఎం.జే.పీ.ఏ.పీ. బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ కార్యక్రమానికి గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పిల్లల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వారి ప్రతిభను వెలికి తీయడానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు, ఆధునిక మౌలిక వసతులు,సాంకేతిక బోధన అందు బాటులోకి తీసుకొస్తున్న ప్రభుత్వం లక్ష్యం ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయికి చేర్చడమేనని పేర్కొన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లు విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా,తల్లిదండ్రులుఉపాధ్యాయుల మధ్య మరింత సత్సం బంధాలను పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. పిల్లల చదువుపై ప్రతి ఒక్క తల్లి దండ్రి ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే, విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల అధికారులు,స్కూల్ టీచర్లు టిడిపి నాయకులు,అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.






# బీసీ సంఘం నాయకులు గోవింద నాగరాజు పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి అంజద్ భాషా..



**నంది ప్రతినిధి, జులై 24 వైఎస్ఆర్ కడప జిల్లా...** కడప నగరంలోని 49వ డివిజన్ విజయదుర్గ కాలనీ నందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీసీ సంఘ నాయకులు గోవిందరాజు తండ్రి గారి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం కడప నియోజకవర్గం సమన్వయకర్త ఎ స్. బి అంజద్ భాషా. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పారు, కుటుంబ పెద్దలు కోల్పోవడం తీరంలోని పేర్కొంటూ ఆ బాధను భరించి మనోధైర్యాన్ని ఆ భగవంతుని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గోవింద నాగరాజు తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శ కార్యక్రమం మాజీ కార్పొరేట్ మహమ్మద్ , షఫీ, మోతుకూరు సుబ్బరాయుడు, ఆర్గనైజర్ సెక్రెటరీ తోట కృష్ణ, సయ్యద్ చాంద్ భాషా, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, నాయకులకు కైలా సుధాకర్, హస్తం అంజి, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వేయడం పగలగొట్టడం, మళ్లీ వేయడం, మళ్లీ పగలగొట్టడం, అభివృద్ధి అంటే ఇదేనా...



**నంది ప్రతినిధి, జూలై 24, వైయస్సార్ కడప జిల్లా** కడప మున్సిపల్ గ్రౌండ్ కు వెళ్లే ప్రధాన మార్గాన్ని రెండు సంవత్సరాల ముందు 72 లతో ప్రజలు వాకింగ్ చేసేందుకు ఎన్నో లక్షణాలు ఖర్చు పెట్టి ఫుట్ పాత్ లాంటిది వేశారు. తర్వాత రోడ్డును దానికంటే హైట్ లో వేశారు. ఇప్పుడు మళ్లీ ఆ ఇటుకులను తీసి రోడ్డు వరకు హైట్ చేస్తున్నారు, వేసేందుకు డబ్బులు, తీసేందుకు డబ్బులు, మళ్లీ వేసేందుకు డబ్బులు ఇలా ఇంకా ఎన్నిసార్లు వేస్తారు తీస్తారు ప్రజలు కట్టే పనులు వృధా చేస్తారు. దీర్ఘకాలిక ప్రణాళిక లేకుండా పనులు ఎందుకు ప్రారంభిస్తున్నారు, ఎందుకు ఆ నాయకులకు ముందు చూపు లేదు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు పనులు కట్టే పనులు అంటే గౌరవం , జవాబుదారీతనం మరియు బాధ్యత లేదా. కడప కార్పొరేషన్ ఇంజనీరింగ్ వ్యవస్థ పైన బాధ కలుగుతుంది వేసే ముందు కనీస ఆలోచన చేయకుండా పనులు చేయడం ప్రజల పన్నులను ఇలా వృధా చేయడం ఎంతవరకు న్యాయం. దీనికి కడప మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కడప ప్రజానీకానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు మారుతాయి నాయకులు మారతారు కానీ విధానాలు మాత్రం ఏమాత్రం మారడం లేదు. వాళ్లు పోతే వీళ్ళు వస్తారు వీళ్ళు పోతే వాళ్ళు వస్తారు కానీ పని చేసే విధానం మరియు ప్రజల కట్టే పనులను వృధా చేయడం మాత్రం సేమ్ టు సేమ్.

# కడప బీసీ హాస్టల్ లో నరకం చూస్తున్న విద్యార్థులు తక్షణమే స్పందించండి..

**నంది ప్రతినిధి, జులై 24, వైయస్సార్ కడప జిల్లా...**

వందమంది ఆడపిల్లలకు కేవలం నాలుగు వాష్ రూమ్... పై కప్పు పెచ్చులు ఊడిపడి ఒక పాపకి గాయాలు..

కనీసం తినడానికి వీలు లేని అన్నం..

ఇది కడపలోని బి సి బాలికల హాస్టల్ పరిస్థితి..

కడప నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో ఈరోజు రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి. ఆంజద్ భాషా, వైయస్సార్ పి జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ స్వయంగా సందర్శించారు. హాస్టల్లోని దయనీయ పరిస్థితిని చూసి వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..

హాస్టల్లో వెలుగు చూపిన ఘోరమైన సమస్యలు..

1. శిధిలావస్థలో భవనం. 1950 నాటి భవనం కావడంతో స్లాబ్ హెచ్చులు ఊడిపడి ఇటీవల ఒక అమ్మాయి గాయపడి ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుంది. 2. ప్రమాదకరమైన కరెంట్ వైరింగ్ పాతకాలం వైరింగ్ వల్ల వర్షాకాలము స్విచ్లు వేస్తే షాప్ కొడుతోంది. 3. చదువుకోడానికి సరైన లైటింగ్ కూడా లేదు. 4. అతని క్రిష్టంగా భోజనం. అక్కడ వండిన పులగం అన్నంలో గంట కూడా దురంత గట్టిగా ఉంది. 5. రక్షణ లేని వాష్ రూమ్లు 100 మందికి నాలుగే వాష్ రూమ్ లు, అవి కూడా రేకులు ఊడిపోయి చుట్టుపక్కల అపార్ట్మెంట్ల మధ్య ఓపెన్ స్పేస్ లో ఉన్నాయి. 6. సమస్యలపై మాట్లాడిన పిల్లలపై సోషల్ మీడియాలో అసభ్యకర మెసేజ్లు పెడుతున్నారు. 7. గతంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి నిధులతో నిర్మించిన బీసీ భవన్ సిద్ధంగా ఉంది తక్షణమే ఈ విద్యార్థులకు ఆ బీసీ భవన్ కు షిఫ్ట్ చేయాలని కలెక్టర్ వారికి డిమాండ్ చేస్తున్నారు. సోమవారం గ్రీవెన్స్లు కలెక్టర్ వారిని కలవడంతో పాటు విద్యార్థులు వేధిస్తున్న వారిపై ఎస్పీ వారికి ఫిర్యాదు చేసి కఠినంగా తీసుకుంటామని హామీ ఇచ్చారు. 8. ఆడపిల్లల భవిష్యత్ మరియు రక్షణ కోసం జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించిన న్యాయం చేయాలి.. 9. కడప బీసీ బాలికల హాస్టల్.

10. కోపరేటివ్ కాలనీలో బీసీ వసతి గృహంలో సుందర్శి మాజీ డిప్యూటీ సీఎం మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ సమస్యలపై ప్రశ్నించిన బాలికలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన మెసేజ్లు పెడుతున్న వారిపై ఎస్పీ వారి దృష్టికి తీసుకుని తీసుకుంటాం.



# న్యాయశాఖ మంత్రి ఇలాకాలో న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు.





## నంద్యాలలో వైఎస్సార్సీపీ లీగల్ సెల్ రిలే.. నిరాహారదీక్ష న్యాయవాదులకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్

## దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

## జూనియర్ న్యాయవాదులకు నెలకు 10 వేల రూపాయల స్టైఫండ్, 10 లక్షల డెత్ బెనిఫిట్ ఇవ్వాలి!

**నంద్యాల సిటీ బ్యూరో జులై 24 ( నంది పత్రిక )** "ఎన్నికల సమయంలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నంద్యాల పట్టణంలో వైఎస్సార్సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి హాజరై పూర్తి సంఘీభావం ప్రకటించారు. సొంత జిల్లాకు చెందిన న్యాయశాఖ మంత్రి సమక్షంలోనే న్యాయవాదులు వీధిన పడే పరిస్థితి రావడం దారుణమని ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు."నంద్యాల జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, అసెంబ్లీ అధ్యక్షుడు ప్రతాప్రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ రిలే నిరాహారదీక్షకు లీగల్ సెల్ ప్రతినిధులు, న్యాయవాదులు భారీగా హాజరయ్యారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి చెప్పకుండానే జూనియర్ న్యాయవాదులకు ప్రోత్సాహకంగా నెలకు 5వేల రూపాయల స్టైఫండ్ అందించారని, కానీ కూటమి నేతలు 10వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని నాయకులు మండిపడ్డారు." వెంటనే జూనియర్ న్యాయవాదులకు నెలకు 10వేలు స్టైఫండ్ చెల్లించాలని, న్యాయస్థానాల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని, ఉచిత న్యాయసేవల కోసం ప్రతి కోర్టులో 'లీగల్ కియోస్క్'లు ఏర్పాటు చేయాలని, న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక 'ట్రైనింగ్ అకాడమీ' నెలకొల్పాలని, మరణించిన న్యాయవాధుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల డెత్ బెనిఫిట్ అందించాలని, అర్హులైన ప్రతి న్యాయవాదికి ఉచిత ఇంటి స్థలాలు కేటాయించాలని న్యాయవాధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ..."కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతీ వర్గం రోడ్డున పడాల్సి వస్తోందని విమర్శించారు. రైతులు గిట్టుబాటు ధరల కోసం, యువత ఉద్యోగాల కోసం, మహిళలు రక్షణ కోసం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. చివరికి న్యాయం పంచే న్యాయవాదులు కూడా తమ హక్కుల కోసం రోడ్డెక్కడం దారుణమన్నారు. సొంత జిల్లాకు చెందిన న్యాయశాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ ఇక్కడ ఉన్నా... న్యాయవాదులకు సమాధానం చెప్పేవారే కరువయ్యారని విమర్శించారు."

"గతంలో రాయలసీమకు ప్రాధాన్యత ఇస్తూ కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తే... ఈ కూటమి ప్రభుత్వం దానిని కూడా నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే విద్యార్థులు, మెడికోలపై కేసులు పెడుతున్నారని ఇది ఎంతో దారుణమైన చర్యలని, తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు న్యాయవాదుల తరఫున వైఎస్సార్సీపీ పోరాడుతుందన్నారు. భవిష్యత్తులో వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే 'న్యాయవాదుల రక్షణ చట్టం' తీసుకువస్తామని చెప్పారు." "కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలతో సహా గౌరవవేతనం విడుదల చేయాలని, న్యాయవాధుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని రాష్ట్రస్థాయిలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. .





# కూరగాయలతో శాకాంబరిగా దర్శనమిచ్చిన వాసవీ మాత..





## అమ్మవారికి సామూహికంగా సారే సమర్పించిన మహిళలు

**రుద్రవరం ప్రతినిధి జులై 24 (నంది పత్రిక):** అమ్మవారి ఆరాధనకు, ప్రత్యేకించి ప్రకృతిని పూజించే శుభప్రదమైన ఆషాఢ మాసం విశిష్టతను పురస్కరించుకుని, పవిత్రమైన ఆషాఢ శుక్రవారం నాడు రుద్రవరం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో 'శాకాంబరి'గా అత్యంత సుందరంగా అలంకరించారు. ఈ మాసంలో అమ్మవారిని శాకాంబరిగా దర్శించుకుంటే కరువు కాటకాలు తొలిగి, పాడిపంటలు వృద్ధి చెందుతాయని భక్తుల విశ్వాసం; అందులో భాగంగానే ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చీరె, సారె సమర్పించగా, ఆలయ అర్చకులు రామడుగు విశ్వనాథ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రసాదం స్వీకరించారు. ఈ భక్తిపూర్వక వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వంకదార శ్రీనివాసులు,

వైస్ ప్రెసిడెంట్ నల్లగట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారి నల్లగట్ల వెంకట సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం పెద్దలు లింగ వెంకట రంగ నాయకులు, చోళవేటి వెంకట శెట్టి, పెరుమాళ్ళ నరసింహయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉప కార్యదర్శి పెరుమాళ్ళ వెంకట సురేంద్ర, కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులతో పాటు రుద్రవరం గ్రామ, మండల ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.





# పేరెంట్స్ తో ఆత్మీయ సమావేశం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 24:** మెగా పేరెంట్స్ డే సందర్భంగా బండి ఆత్మకూరు లోని ఎంపీపీ స్కూల్ మెయిన్ నందు శుక్రవారం తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు వెంకటరాయుడు, లక్ష్మణస్వామిని పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. పాఠశాలలో కమిటీ చైర్మన్ మారాసు వరలక్ష్మి అధ్యక్షతన ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి కొరకు తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని అన్నారు. తమ విద్యార్థి పాఠశాలకు సక్రమంగా వస్తున్నాడా, లేదా అన్న విషయాలపై శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావడం, డ్రాప్ అవుట్ లేకుండా నమోదును కొనసాగించడం, హాజరు శాతాన్ని పెంచడంలో తల్లిదండ్రుల సహకారం అవసరమని అన్నారు. దీక్ష మరియు లీప్ సహాయ కేంద్రాల ద్వారా డిజిటల్ విద్యా వనరులు మరియు దీక్ష యాప్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. టి ఎల్ ఎం, జాదు పిటార, స్పోర్ట్స్ మెటీరియల్ పై ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా చిక్కి మరియు ప్రత్యేక ఎగ్గ కర్రీ తో పాటు పాయసం,వడ్డింపు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో సహపంక్తి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కడపలో కోవిడ్ సన్నద్ధతపై డీఎంహెచ్‌వో సమీక్ష..

## అన్ని ఏర్పాట్లు పూర్తి: ప్రజలు ఆందోళన చెందొద్దు



**కడప నంది పత్రిక ప్రతినిధి: జూలై 24** కడప జిల్లాలో కోవిడ్-19 పరిస్థితులు, వైద్య సన్నద్ధతపై జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి (ఐవీ&ఌా) శుక్రవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ), కడపను సందర్శించి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్‌తో సమావేశమైన డీఎంహెచ్‌వో జిల్లాలోని కోవిడ్ పరిస్థితులు, నమూనాల సేకరణ (శాంప్లింగ్) విధానం, ౹ూ=× వార్డులో అందిస్తున్న చికిత్స, కోవిడ్ ఐసీయూలో పడకల లభ్యత, ఆక్సిజన్ సిలిండర్ల నిల్వ, ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ పనితీరు తదితర అంశాలపై సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల (+వీజ)లోని వైరాలజీ ప్రయోగశాలను సందర్శించి, అసోసియేట్ ప్రొఫెసర్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం, భారత వైద్య పరిశోధన మండలి (×జవీ=) మార్గదర్శకాల ప్రకారం కోవిడ్ నమూనాల సేకరణ, పరీక్షల నిర్వహణ, నాణ్యత ప్రమాణాలు, పరీక్షా విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కోవిడ్-19కు సంబంధించి అన్ని రకాల సన్నద్ధతలు పూర్తి స్థాయిలో ఉన్నాయని డీఎంహెచ్‌వో తెలిపారు. కోవిడ్ ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ, అత్యవసర మందులు, వైద్య పరికరాలు తగినంతగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు కోవిడ్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే జ్వరం, దగ్గు, గొంతునొప్పి, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచనల మేరకు పరీక్షలు చేయించుకుని అవసరమైన చికిత్స పొందాలని డీఎంహెచ్‌వో సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇద్దరు బీహార్ చైన్ స్నాచెర్స్ అరెస్ట్...

## రూ. 1,40,000/- నగదు స్వాదీనం...

**కర్నూల్ సిటీ నంది పత్రిక** జూన్ నెల కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఉల్చాల రోడ్డు ఆదిత్య నగర్లో ఒక వివాహిత ఉదయం 7 గంటల సమయంలో పాల ప్యాకెట్ కొనుక్కొని రావడానికి గాను దగ్గర్లోని కిరాణా షాప్ కి వెళ్ళగా ఇంతలో గుర్తు తెలియని ఇద్దరు మగ వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ మీద సదరు మహిళలు సమీపించి తన మెడలో ఉన్నటువంటి సుమారు 2 తులాల బంగారు పుస్తెల గొలుసును లాక్కొని వెళ్లారు .ఆ ఫిర్యాదు పై కేసు నమోదు పరచి, అందుబాటులోని సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించి, సీఐ విక్రమ్ సింహ, ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో, బీహార్ రాష్ట్రం క్రైమ్ డిటెక్టివ్ టీంలతో సంప్రదించి, సదరు బంగారు గొలుసును దొంగలిచిన వారిని బీహార్ రాష్ట్రం, పాట్నా, బకార్గంజ్ కి చెందిన రవి కుమార్ కేశరి, దీప్ కుమార్ ఏ అంకిత శర్మ లుగా గుర్తించారు.యస్ ఐ చంద్ర శేఖర్ రెడ్డి, యస్ ఐ పోసా శ్రీనివాసులు, హెచ్ సి జీనస్, పి సి శ్రీనివాసులు, పి సి మురళీధర్ లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వారి ఇద్దరినీ గాలించి పాట్నా లో అరెస్ట్ చేశారు. వారి నుండి బంగారు గొలుసు ఇతరులకు అమ్ముకోగా వచ్చిన 1,40,000/- రూపాయలను స్వాదీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం గౌరవ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడమైనది.



# ఈర్నపాడులో మెగా పేరెంట్స్ డే





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 24:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యా కమిటీ చైర్మన్ అన్నెం ప్రతాపరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ వేరకు ప్రతి కుటుంబంలో తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. పాఠశాలలో అధ్యాపకులు చెప్పే బోధనలను విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధనలతో పాటు వారి సమగ్ర వికాసానికి పోషకాహారంతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని సమర్థవంతంగా అందిస్తున్నామని అన్నారు. గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో మన పాఠశాల విద్యార్థి షమీర్ 582 మార్పులు సాధించి అత్యుత్తమ ప్రతిభతో పాఠశాల షైనింగ్ స్టార్ గా నిలిచి పాఠశాల ప్రతిష్టను పెంచారని కొనియాడారు. కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా హాజరైన పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా నైతిక విలువలతో కూడిన బోధన అందించినప్పుడే వారు భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడి దేశాభివృద్ధికి పాటుపడతారని దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకల్లో దాతలు మేడ నిరంజన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిట్టం రామకృష్ణారెడ్డి,అన్నెం శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**కడమల కాల్వలో** మండల పరిధిలో ఉన్న కడమల కాలవ గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపుకు, విద్యాభివృద్ధికి కృషి చేయాలని పలువురు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ ఉపాధ్యాయులు యేసురత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాగాల వెంకటరమణ, ఎద్దుల సుబ్బరాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కలిసి కృషి చేద్దాం.

## -జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి



**కాశినాయన జూలై 24 (నంది పత్రిక)**పాఠశాలకు, తల్లిదండ్రులకు మధ్య వారధి "మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 4.ా"అని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసిం వల్లి పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికైనా, విద్యార్థి సమగ్రాభివృద్ధికైనా తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎంతైనా అవసరమని ఖాసిం వల్లి అన్నారు. శుక్రవారం కాశినాయన మండలంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలాయ పల్లె నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి బాబు ఆధ్వర్యంలో మెగా పేరేంట్ టీచర్స్ మీటింగ్ 4.ా ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసిం వల్లి మాట్లాడుతూ... మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే మన మొదటి గురువులని వారి వద్ద నుంచే మనం విలువలు, క్రమశిక్షణ వంటి గుణాలు అలవరచుకుంటామన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి బాబు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలు సెల్ ఫోన్,టీ.వీ లకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఫోన్లలో లీప్ యాప్ ను ఇన్స్టాల్ చేసి ఇవ్వడం జరిగింది. విద్యార్థులు లీప్ యాప్ ను బాగా వినియోగించుకోవాలని కోరారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నిర్మల,ముఖ్యఅతిథి దిన్నెపు కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు,అంగన్వాడీ కార్యకర్త సుశీలమ్మ, దాతలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# శంకరాపురం చేపల చెరువు తనిఖీ..

# ప్రజారోగ్యానికి హాని కలిగిస్తే కఠిన చర్యలు





## వైద్యాధికారుల హెచ్చరిక

**బద్వేల్, జూలై 24: (నంది పత్రిక )** వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ మండలం చింతలచెరువు పరిధిలోని శంకరాపురం గ్రామంలో చేపల చెరువు నుంచి దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు కలుగుతున్నాయంటూ గ్రామస్తులు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి ఆదేశాలపై తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శంకరాపురం గ్రామంతో పాటు చేపల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చేపల చెరువులో నిర్జీవ జంతువుల అవశేషాలు లేదా ఇతర వ్యర్థాలను వేయడం, నీటిని కలుషితం చేయడం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం శంకరాపురం గ్రామంలో నిర్వహించిన "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమంలో భాగంగా బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే అంటువ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ఆరోగ్య విద్య ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, చింతలచెరువు విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది అఖిబాను, గంగాభవాని, ఆశ కార్యకర్తలు బాలరాణి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి భరోసా

## ఈఎస్ఐ హెల్త్ కార్డులను త్వరలో అందజేస్తాం

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం ఆయన సుంకేసుల రోడ్డు, సంతోష్ నగర్, వెంకటరమణ కాలనీ, బళ్ళారి చౌరస్తా, కృష్ణ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, కార్మికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అర్హులైన పారిశుద్ధ్య కార్మికులకు త్వరలోనే ఈఎస్ఐ హెల్త్ కార్డులను అందించేందుకు చర్యలుతీసుకుంటామన్నారు. ఈ కార్డుల ద్వారా కార్మికులు ఈఎస్ఐ పరిధిలోని వైద్య సేవలను సులభంగా పొందగలరని వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నందున వారి సంక్షేమం, ఆరోగ్యంపై నగరపాలక కట్టుబడి ఉందన్నారు. కార్మికులకు అవసరమైన ఆయిల్, సబ్బులు, వస్త్రాలు, చెప్పులు అలాగే భద్రతా పరికరాలతో పాటు దాదాపు కోటి రూపాయలకు పైగా వెచ్చించి పనిముట్లు అందించినట్లు తెలిపారు. కాగా ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీ సమీపంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్‌ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ రాంగోవింద్ రెడ్డి, అతని సహచర ఉద్యోగులు కలిసారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించడం, సమస్య పరిష్కారానికి వేగవంతంగా అడుగులు వేస్తుండటంపై కమిషనర్‌ను అభినందించారు. కార్యక్రమంలో సానిటరీ ఇంస్పెక్టర్లు మల్లికార్జున, కుర్మయ్య, రవి, మునిస్వామి, పాల్గొన్నారు.

# ఆదోనిలో మెగా పీటీఎం 4.0 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆదోని పట్టణంలోని ఆర్.ఆర్. లేబర్ కాలనీలో ఉన్న పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం 4.0 ( పేరెంట్- టీచర్ మీటింగ్ ) కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, నైతిక విలువల పెంపొందింపులోతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మెగా పీటీఎం వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదువుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ మల్లికార్జున ,తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# విద్యాసంస్థల బంద్ విజయవంతం



## మెగా పేరెంట్స్ మీటింగ్ నందు ఎమ్మెల్సీ బిటి నాయుడును అడ్డుకున్న విద్యార్థి యువజన నాయకులు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు, ఐసా, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, సంఘాలు డిమాండ్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛందంగా బంద్ ప్రకటించాల్సింది పోయి బిజేపీ కి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం.నీట్ పేపర్ లీకుకు ప్రధాన బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వామపక్ష విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూలు జిల్లా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో 24/07/2026 వ తేదీ న కర్నూల్ నగరంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం గాంధీ విగ్రహం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి కర్నూల్ నగరంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ మరియు ప్రభుత్వ విద్యాసంస్థలన్నీ కూడా బంద్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ భాష, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మహేంద్ర, ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ లు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంద్ నిర్వహిస్తే, నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు. నీట్ లీకేజ్ వల్ల దేశవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టిఏ సంస్థను రద్దుచేసి ఏ రాష్ట్రాలకు ఆ రాష్ట్రాలు స్వచ్ఛంతంగా నీట్ ప్రవేశ ఎగ్జామ్ నిర్వహించుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని వారు అన్నారు, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి యువకుల పైన కేంద్ర ప్రభుత్వం తన భద్రత బలగాలతో విద్యార్థులపై అతి దుర్మార్గంగా లాటిచార్జ్ చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు, పోలీస్ డ్రెస్ ముసుగులో ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాలు అమ్మాయిలు అని కూడా మేకులు కొట్టిన కర్రలతో అమ్మాయిలను అసభ్యకరంగా తాకుతూ ఇస్తాను సారంగా కొట్టడం జరిగింది విద్యార్థుల రక్తం చిందించినటువంటి ప్రభుత్వాలు రాజ్యంలో నిలిచినట్లు చరిత్రలో లేదు ఇది బిజెపి పతణానికి తొలిమెట్టు అని చెప్పి వారు అన్నారు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు తెలిపిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు. ప్రభుత్వ విద్య సంస్థలు పోలీసులను కాపలా పెట్టుకుని బంద్ ను అడ్డుకోవడానికి ప్రయత్నం, మెగా పేరెంట్స్ మీటింగ్ మరియు క్లాసులు బాయ్ కట్ చేసి బంద్ ను విజయవంతం చేసిన విద్యార్థి, యువజన నాయకులు 2014 నుండి దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఈ అంశంపై స్పందించలేదు బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు, ఆంధ్రప్రదేశ్ లో బాబు-జగన్-పవన్ అని ఇప్పుడు అర్థమవుతోంది. విద్యార్థుల పక్షాన నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తొత్తుగా మారి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం పాలసీలను రాష్ట్రంలో అమలు చేస్తూ విద్యా కార్పొరేటీకరణకు వత్తాసు పలుకుతూ విద్యార్థుల భవిష్యత్తును చీకట్లోకి నెట్టి వేస్తుందన్నారు .కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేసే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారుల్లో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి నీ పేపర్ లీక్ వల్ల మరణించిన కుటుంబాలకు అండగా ఉండి భవిష్యత్తు రాష్ట్రంలోనే స్వయంగా నీట్ ఎగ్జామ్ ఏర్పాటు చేసేలా తగు చర్యలు చేయాలని చెప్పి ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు, అనంతరం నగరంలో ఉన్నటువంటి టౌన్ మోడల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహణ సందర్భంగా టిడిపి ఎమ్మెల్సీ అయినటువంటి బిటి నాయుడుని విద్యార్థి యువజన సంఘాలుగా అడ్డుకోవడం జరిగింది . అనంతరం ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన విద్యార్థుల కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి యువజన సంఘాలు ఆందోళనను విరమించుకున్నారు

అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాయి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, ఏవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శి నాగరాజు బిసన్న, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శి, అభిరామ్ అశోక్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శి అరుణ్, అంజి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్ భాష జిల్లా కమిటీ నాయకులు కిషన్ రాజ్ చాణిక్య శివశంకర్ పైసా జిల్లా సహాయ కార్యదర్శి పవన్ నాయకులు అర్జున్, అఖిల్ , చంటి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






# విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం.

**ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**ఢిల్లీ నగరంలోని జంతర్ మంతర్ దగ్గర విద్యార్థులతో చర్చలు జరపాలి**

**విద్యార్థులపై పాశవికంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి**

**బేతంచెర్ల జులై 24 ( నంది పత్రిక ).** నీట్ పేపర్ లీకేజీ కారకులైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి ( ఎఐఎస్ఎఫ్) యువజన సంఘం ( ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో,దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యాసంస్థల బందు బేతంచెర్ల పట్టణంలో విజయవంతం చేసి,అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ ఐటిఐ కళాశాల నుంచి వందలాది విద్యార్థులతో పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ ముఖ్యఅతిథిగా హాజరై వారు బంద్ ని ఉద్దేశించి మాట్లాడుతూ

నీట్ పేపర్ లీకేజీ కి భాధ్యత వహిస్తూ,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని గత నెల రోజులుగా చేస్తున్న విద్యార్థుల ఉద్యమానికి స్పందించి వెంటనే సంప్రదింపులు చేయకుండా శాంతియుతంగా ఉద్యమం చేపడుతున్న లక్షలాదిమంది విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీ చార్జీలు చేయడం,అమ్మాయిలని అని చూడకుండా దారుణంగా కొట్టడం,ప్రజాస్వామ్యంలో ఇది ఒక దురదృష్టకరమని వారన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హయంలో వరుసగా పేపర్ లీకేజీలు జరుగు తున్నాయని మండిపడ్డారు.ఒక్క నీట్ పేపర్ వరసగా లీకేజీ అవుతుందని అన్నారు. ఎన్.టి.ఏ. అసమర్థత స్పష్టంగా కనపడుతున్నది.ఇది బీజేపీ జేబు సంస్థలాగా పని చేస్తుందని అన్నారు. ఎన్నో,వేల లక్షల మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కలలను నిరాశ కలిగించేలా చేశారన్నారు. పేపర్ లీకేజీ వల్ల 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ఇవన్ని కేంద్ర ప్రభుత్వ హత్యలే అన్నారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయాలని నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,గత 25రోజులుగా పర్యావరణవేత్త సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండా వారిని అరెస్ట్ చెయ్యడం దారుణం అని అన్నారు. వారికి మద్దతుగా ప్రజా లోకమంతా ఉందని, ప్రజాస్వామ్యంలో హక్కులను హరించేందుకు ఎవరికీ అర్హత లేదని వారు అన్నారు. ఇలా అరెస్ట్ చేస్తే ప్రజా స్వామ్యం లో హక్కులు అడిగేందుకు స్వేచ్ఛ కోల్పోతామని అన్నారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్టిఎ ను తక్షణమే రద్దు చేయాలని శుక్రవారం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందును బేతంచెర్ల పట్టణంలోకూడా విజయవంతం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్,దస్తగిరి, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మధు, గౌరి ఉదయ్,శివ, విజయ్,భాస్కర్,దేవరాజు, ఖదీర్,కిరణ్, కార్తిక్, హమీద్, మహబూబ్,పూసల గోపి, అస్లామ్ లతో పాటుగా వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం రాయలసీమ ఐక్య విద్యార్థి సంఘాలు.




**కర్నూలు సిటీ, నంది పత్రిక** ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జీకి నిరసనగా శుక్రవారం కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.ఈ బంద్ కార్యక్రమానికి రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి. భరత్ కుమార్ ఆచారి,విశ్వ విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు పగడాల ఆనంద్ బాబు,ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎద్దుపెంట అంజి నాయకత్వం వహించారు. విద్యార్థులపై అమానుషంగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, విద్యార్థుల హక్కులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాయకులు తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలియజేసే విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విద్యార్థుల ఐక్యతను చాటాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం ప్రశాంతంగా సాగింది.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని,ఈ ఘటనలకు భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర సహయ కార్యదర్శి జి. నల్లారెడ్డి,విద్యార్థి సమాఖ్య నాయకులు మహబూబ్, ఏపీయస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృశక్తి జాగరణతోనే దేశం సర్వతోముఖాభివృద్ధి





**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి. తి. దే.**

**జూపాడుబంగ్లా. జూలై 24. (నంది పత్రిక ):**మాతృశక్తి జాగరణతోనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, మాతృశక్తి అనేది కేవలం కుటుంబానికే కాదు, సమాజానికీ, దేశానికీ మూలాధారమని, మాతృశక్తి మేల్కొంటే కుటుంబం వికసిస్తుందని, కుటుంబం వికసిస్తే సమాజం బలపడుతుందని, సమాజం బలపడితే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మూడురోజులు జి. వెంకట రమణయ్య చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు ఇల్లూరి లక్ష్మీనారాయణ శ్రేష్ఠి, అర్చకులు సత్యమయ్య, శివయోగి సిద్దరామేశ్వర నాగలింగేశ్వర బ్రహ్మవిద్యా ఆశ్రమం నిర్వాహకులు గోవిందుస్వామి, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, అన్నదాన సత్రం నిర్వాహకులు రామయ్య, స్కాలర్స్ ఇ. మీ. పాఠశాల ప్రిన్సిపాల్ కాళ్ళూరి లక్ష్మి, అర్చకులు ఉమ్మయ్య, భజన మండలి సభ్యులు చిన్నతిరుపాలు, జి.రంగస్వామి, బాబు, రాము, కృష్ణమూర్తి, నాగశేషులు, నారాయణరెడ్డి, వెంకటరమణ, శ్రీవీరభద్రస్వామి దేవస్థానం పూజారి పాండురంగస్వామి, మల్లిఖార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ 4.0.




**బేతంచెర్ల జులై 24 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం గొరుమానుకొండ గ్రామ పరిధిలో గల ఏపీ మోడల్ స్కూల్ లో మెగా పి.టి.ఎం.4.౦ ను, శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో, పేరెంట్స్ తో ముచ్చటించారు. విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ రిపోర్టులను పరిశీలించి,మంచి మార్కులు సంపాదించే లాగా విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించి,వారి అభ్యున్నతికి పాటుపడాలని, ఉపాధ్యాయులతో కలిసి మెలిసి ఉంటూ,తమ పిల్లల పట్ల సందేహాలను నివృత్తి చేసుకుంటూ వారి భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వ అందించే విద్యా పథకాలు, ప్రతి విద్యార్థికి సక్రమంగా అందుబాటులో ఉండేలాగా సహకరించాలని, వారికి మంచి విద్యాబోధన అందించడం ద్వారా వారి భవిష్యత్తు తలరాతలను మార్చాలని సూచించారు. అంతే గాకుండా ప్రిన్సిపల్ టి.మరియా దాస్ తో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు త్రీఫేస్ నిరంతర విద్యుత్ సౌకర్యం, త్రాగడానికి మినరల్ వాటర్, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల కోసం రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి. కమిటీ చైర్మన్ బాలకృష్ణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బషీరున్నిసా, ఎం.పీ.డీ.వో. ఫజల్ రెహ్మాన్, బుగ్గన ప్రసన్నలక్ష్మి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలి....






**తల్లిదండ్రుల కు ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలి....**

**38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు...**

నంద్యాల ప్రతినిధి. జూలై 24. (నంది పత్రిక ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు నంద్యాల నియోజకవర్గం లోని నందమూరి నగర్ 38 వార్డు లోని పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో,ఉర్దూ ప్రాధిమిక పాఠశాలల నందు శుక్రవారం 38 వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది బుగ్గరాముడు కి ఘన స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి బుగ్గరాముడు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి పాఠశాలలో మంచి క్రమశిక్షణ మరియు నైతిక విలువలతో కూడిన చదువు చదువుకొని గొప్ప ప్రయోజకులు కావాలని , మిమ్మల్ని కన్నవారికి, ఉన్న ఊరికి, ఉపాధ్యాయులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర శ్రమ పట్టుదల కృషి అవసరమని తెలిపారు.మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని చెప్పారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే స్థానిక మంత్రి ఫరూక్ వారి కుమారులు ఫిరోజ్,ఫయాజ్ ఆధ్వర్యంలో పాఠశాలను మరింత అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళతాం అని ఆయన అన్నారు.హై స్కూల్ కు తన వంతు సహాయం కింద ఒక బీరువాను డోనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి ,పీరా సాహెబ్ , ఉర్దూ స్కూల్ హెడ్ మాస్టర్ జానీ,టీడీపీ నాయకులు వడ్డే నాగేంద్ర, మహేష్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి నంద్యాల**




**నంద్యాల ప్రతినిధి. జూలై 24. (నంది పత్రిక ):**స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు లక్ష్మీదేవి భూమని శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ఏ ధనుంజయ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు హరినాథ్ పాల్గొని మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు కరువు కాటకాలతో అల్లాడుతూ ఉన్నారు.రైతులు అతివృష్టి అనావృష్టితో అనేక ఇబ్బందులు పడుతున్నారు.మూతపడిన పరిశ్రమలను తెరిపించి యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఇలా అనేక సమస్యలపై ఈనెల 26వ తారీఖున బనగానపల్లె లో జరిగే సిపిఐ విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని నంద్యాల పట్టణ సిపిఐ ప్రజా సంఘాలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశమునకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరుగుతుంది.

## నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు: బండి సంజయ్

ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

# ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలి

## అన్న క్యాంటీన్ల నిర్వాహకులకు కమిషనర్ ఆదేశం

## ఆహార నాణ్యత ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలి



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** అన్న క్యాంటీన్లలో భోజనం చేసే ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని, ఆహార నాణ్యత ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం ఆయన సెట్కూరు కార్యాలయం వద్దనున్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, ఆహార నాణ్యత, తాగునీటి వసతులను పరిశీలించి, భోజనదారులతో మాట్లాడారు. డిజిటల్ విధానంలో టోకెన్ల జారీ ప్రక్రియను పరిశీలించి, లబ్ధిదారులకు టోకెన్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరికీ తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్న క్యాంటీన్లను నిర్వహిస్తోందన్నారు. ఒక్కో భోజనానికి ప్రభుత్వం రూ. 65 సబ్సిడీ అందిస్తూ, లబ్ధిదారుల నుంచి కేవలం రూ. 15 మాత్రమే వసూలు చేసి త్రిపూటల భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పథకంలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని నిర్వాహకులను ఆదేశించారు.



# మెగా పేరెంట్స్‌టీచర్స్ ఫెస్టివల్ ఘన విజయం

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి వరాల వర్షం



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెల్ల లోని ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్‌టీచర్స్ సమావేశం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి భూమా అఖిలప్రియ గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి 300 మందికి పైగా తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు హాజరై విజయవంతం చేశారు. విద్యార్థులు మరియు పాఠశాల అభివృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గారు విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు కీలక హామీలు ప్రకటించారు. పాఠశాల క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయించడంతో పాటు, విద్యార్థులకు క్రికెట్ కిట్ అందజేస్తానని, పాఠశాలకు అవసరమైన పీఈటీ (గ్రాష్ట్రఎంఅమ్ఖ్రీ జుఎబమ్ఘ్అశీఅ ఎమ్ఖుఎష్ట్రవతీ) పోస్టు మంజూరు కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే పాఠశాలకు సిమెంట్ అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, తన కుటుంబ ట్రస్ట్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేసి వారి ఉన్నత విద్యకు అండగా నిలుస్తామని ప్రకటించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, "తల్లికి వందనం" వంటి సంక్షేమ పథకాలతో పాటు విద్యార్థులకు అందిస్తున్న స్టూడెంట్ కిట్లు వారి విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. కిట్లలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, డిక్షనరీ, స్కూల్ బ్యాగ్, యూనిఫార్ములు, బెల్ట్, షూస్ వంటి అన్ని అవసరమైన వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని వివరించారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా చీజుజు, ××ు కోచింగ్ మెటీరియల్, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు అందించడం ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గారి ప్రకటనలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల అభివృద్ధికి మరింత ఊతమిచ్చే మైలురాయిగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.



# పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## తల్లిదండ్రులకు కమిషనర్ చల్లా ఓబులేసు సూచన



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శుక్రవారం ఓల్డ్ కంట్రోల్ రూం వద్దనున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్‌టీచర్ సమావేశం (4.0)కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రంగవల్లులు (ముగ్గులు) ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పిల్లల చదువుతో పాటు వారి హాజరు, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధిపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో నిర్వహించే పేరెంట్‌టీచర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరై ఉపాధ్యాయులతో విద్యార్థుల విద్యా పురోగతిపై చర్చించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అన్ని అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎం. హుస్సేన్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ టి. భాను, వైస్ చైర్మన్ ఎస్. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కోటపాడు లోమెగా పేరెంట్స్ డే



**సిరివెళ్ల ( నంది పత్రిక) జూలై 24:** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శకుంతలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబంలో తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. నీటి సంఘం చైర్మన్ రాంపుల్లయ్య మాట్లాడుతూ పాఠశాలలో అధ్యాపకులు చెప్పే బోధనలను విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బాల నాగమణి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధనలతో పాటు వారి సమగ్ర వికాసానికి పోషకాహారంతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని సమర్థవంతంగా అందిస్తున్నామని అన్నారు. గత సంవత్సరంలో కన్నా ఈ సంవత్సరంలో స్టెంట్ పెరిగిందని అత్యుత్తమ ప్రతిభతో పాఠశాల షైనింగ్ స్టార్ గా నిలిచి పాఠశాల ప్రతిష్టను పెంచారని కొనియాడారు. నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ బుసిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా నైతిక విలువలతో కూడిన బోధన అందించినప్పుడే వారు భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడి దేశాభివృద్ధికి పాటుపడతారని దిశా నిర్దేశం చేశారు. తధానంతరం నంద్యాల జిల్లా డీఈవో జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతోనే ఈ స్కూల్ డెవలప్మెంట్ జరిగిందని జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఈ గ్రామంలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శేష ఓబుల్ రెడ్డి, శంకర్ రెడ్డి, మరి నాయుడు, సుబ్బారావు, తిరుపాలు,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న పూజారి శ్రీనివాసులు.

**సిరివెళ్ల..(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం నాడు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ హిందూ ప్రచార సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాసులు



స్వామి ఆధ్వర్యంలో దాదాపుగా నూట ఇరవై మందికి నాణ్యమైన పెన్నులు, పుస్తకాలు, వాటర్ బాటిల్ లు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ ప్రచారం సేవాగుణం తమ లక్ష్యమని చిన్నప్పటినుండే పిల్లలు సేవాగుణం క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఆధ్యాత్మిక చెన్నకేశవ హిందూ ప్రచార సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులందరికీ తన వంతు సహాయంగా ఈ వస్తువులను అందజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభావతమ్మ, శేఖర్, కేశవ స్వామి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చదువు పూర్తి కాగానే ఉద్యోగాలు





**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు**

**పారిశ్రామీకరణతో స్థానికంగానే ఉద్యోగాలు**

**విద్యకు ప్రాధాన్యమిస్తున్న సీఎం చంద్రబాబు**

**పేద విద్యార్థుల ఉన్నత చదువులకు**

**సంక్షేమ పథకాలు అమలు**

**మెగా పీటీఎంతో విద్యార్థుల ప్రగతి మరింత**

**పురోగతి : మంత్రి సవిత**

**స్టేషన్ పేట ఎంజేపీలో ఘనంగా మెగా పీటీఎం**

**నర్సాపురం బ్యూరో చీఫ్ జూలై 24 నందిపత్రిక:** యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఉన్నత విద్య పూర్తికాగానే స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని, విద్యార్థుల డ్రాపౌట్ల నివారణే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని అన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటీఎం)తో విద్యార్థుల పురోగతి మరింత మెరుగుపడుతుందన్నారు. నర్సాపూర్ నియోజక వర్గం స్టేషన్ పేటలో ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నారాయణ నాయకర్ తో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ గురుకుల విద్యను ప్రారంభిస్తే, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అత్యధిక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటయ్యాయన్నారు. 2014-19 మధ్య సీఎం చంద్రబాబునాయుడు 75 బీసీ గురుకులాలను ఏర్పాటు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో 12 ఎంజేపీ గురుకులాలను స్థాపించారన్నారు. బీసీ బిడ్డలు ఉన్నత విద్యలు చదవాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది విద్యా సంవత్సరంలో కొత్తగా పది బీసీ గురుకులాలను ప్రారంభించారన్నారు. ఆరు బాలిక బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అభివృద్ధి చేశారన్నారు. బీసీ గురుకులాల్లో చదవే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన, పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. బీసీ గురుకులాలు, హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా, డ్రాపౌట్ల నివారణకు పలు సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

**నివాసం ఉన్న చోటే ఉద్యోగాలు** ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా యువతకు ఉద్యోగాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. పరిశ్రమల రాకతో ఉన్నత ఉద్యోగాలు పూర్తి కాగానే యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. ఈ రెండూ అందుబాటులోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరంగా దూసుకుపోవడం తథ్యమని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు. మెగా పీటీఎం నిర్వహణతో విద్యార్థుల ప్రగతితో పాటు వారి మానసిక, శారీరక స్థితిగతులపైనా తల్లిదండ్రులకు మరింత అవగాహన కలుగుతుందన్నారు. ఈ ఏడాది మే నెలలో విడుదలైన టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ఎంజేపీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నారాయణ నాయకర్ మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మెగా పీటీఎం నిర్వహణతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య అవగాహన పెరిగి, విద్యార్థుల అభివృద్ధికి మరింత దోహదపడతారన్నారు.

అనంతరం మంత్రి సవిత... విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత సహా పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు



నంది పత్రిక

శనివారం 25 - 07 -2026

# కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్య







**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**త్వరలో మరో డీఎస్సీ నిర్వహణ**

**క్వాలిఫైడ్ టీచర్లతో విద్యా బోధన**

**సన్నబియ్యంతో విద్యార్థులకు రుచికరమైన భోజనం**

**విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ**

**విద్యార్థుల డ్రాపౌట్ల నివారణే లక్ష్యం**

**ఇంట్లో ఎందరు విద్యార్థులున్నా అందరికీ తల్లికి వందనం**

**మెగా పీటీఎంలతో విద్యార్థుల ప్రగతి మరింత పురోగతి**

**వంద రోజుల యాక్షన్ ప్లాన్ తో పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు రాక**

**జగన్ ది కేవలం ప్రచార పిచ్చి మాత్రమే : మంత్రి సవిత**

**ఘనంగా తూర్పుతాళ్లు ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం**

**నర్సాపురం బ్యూరో చీఫ్ జూలై 24 నందిపత్రిక** కార్పొరేట్ విద్యా సంస్థల కంటే మెరుగైన, నాణ్యమైన విద్యను ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందిస్తున్నామని, క్వాలిఫైడ్ టీచర్లతో బోధన సాగిస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విశాలమైన గదులు, మైదానాలు ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉన్నాయన్నారు. త్వరలో మరో డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేయనున్నట్లు తెలిపారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటీఎం)తో విద్యార్థుల పురోగతి మరింత మెరుగుపడుతుందని అన్నారు. రికార్డు స్థాయిలో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. నరసాపురం నియోజకవర్గం తూర్పుతాళ్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రులుఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం(మెగా పీటీఎం) (వీవస్థు గావీ 4.0) లో స్థానిక ఎమ్మెల్యే బొమ్మడి నారాయణ నాయకర్ తో కలిసి ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ విద్యను గాడినపెడుతున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం కూడా అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా రూ.13 వేలను తల్లుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ ఏడాది కూడా 67.47 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం లబ్ధి కలిగేలా రూ.10,120.78 కోట్లు అందజేశారన్నారు. ఆ నిధులు 42,70,802 మంది తల్లుల ఖాతాలో జమ చేశారన్నారు. విద్యామిత్ర కిట్ల ద్వారా పుస్తకాలు, యూనిఫాం, బూట్లు వంటి తొమ్మిది రకాల వస్తువులను విద్యార్థులకు అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో మరో డీఎస్సీ** కూటమి ప్రభుత్వం రాకతో ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలకు మహర్దశ ప్రారంభమైందని మంత్రి సవిత తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. త్వరలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి మంత్రి నారా లోకేశ్ సిద్ధమవుతున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ధీటైన విద్య ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందిస్తున్నామన్నారు. క్వాలిఫైడ్ టీచర్లతో బోధన సాగిస్తున్నామన్నారు. విశాలమైన తరగతి గదులు, మైదానాలు కేవలం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉన్నాయన్నారు. కేవలం విద్య మాత్రమే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రోత్సహిస్తూ విద్యార్థుల మానిసిక, శారీరక ఎదుగుదలకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**రికార్డు స్థాయిలో మెగా పీటీఎం** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయడమే మెగా పీటీఎం ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత నాలుగో పీటీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి తల్లిదండ్రులుఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం గిన్నీస్ రికార్డు సాధించిందన్నారు. ఈ సమావేశాల ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి, వారి శారీరక, మానసిక స్థితిగతులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చించే అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా విద్యార్థుల పురోగతి మరింత పెంచేలా ఈ సమావేశాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని మంత్రి సవిత తెలిపారు. గతంలో జగన్ ప్రచార పిచ్చి కారణంగా విద్యార్థులకిచ్చే కిట్లపై ఆయన ఫొటోలు ముద్రించే వారని మంత్రి సవిత విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి ఫొటోల పిచ్చిలేదన్నారు. విద్యార్థుల ప్రగతిపైనే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నిరంతర ఆలోచన చేస్తుంటారన్నారు. విద్యా మిత్ర కిట్లపై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫొటో ముద్రించామన్నారు. టెన్త్ లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలు, గురుకులాల విద్యార్థుల ఫొటోలతో అన్ని పత్రికల్లో మొదటిపేజీలో యాడ్ ప్రచురించారన్నారు. షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహించి, టెన్త్, ఇంటర్ లో ప్రతిభ చాటిన విద్యార్థులను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్కరించామన్నారు. ఇదీ ప్రభుత్వ విద్యపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మంత్రి నారా లోకేశ్ అమలుచేసిన వంద రోజుల యాక్షన్ ప్లాన్ తో గతంలో ఎన్నడూ సాధించని ఫలితాలను టెన్త్, ఇంటర్ పరీక్షల్లో సాధ్యమైందన్నారు. ఎమ్మెల్యే బొమ్మడి నారాయణ నాయకర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో సీట్లకు డిమాండ్ ఏర్పడిందన్నారు. కొన్ని పాఠశాలల్లో అడ్మిషన్లు ముగిసాయనే బోర్డులు సైతం దర్శనమిస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత, ఎమ్మెల్యే బొమ్మడి నారాయణ నాయకర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలోటీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం చైర్మన్ గంటా త్రిమూర్తులు, టైలర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ సహా పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి: టీజీపీ ఈఈ ఎం. మురళీకృష్ణ

### గ్రామాల్లో చాటింపు వేయించాలని నీటి సంఘాల అధ్యక్షులకు ఆదేశం



**రుద్రవరం ప్రతినిధి జులై 24 (నంది పత్రిక):** తెలుగుగంగ ప్రాజెక్ట్ ఆయకట్టు కింద ఈ ఏడాది రైతులు వరి సాగు చేయవద్దని, ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని టీజీపీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. మురళీకృష్ణ సూచించారు. ఆయన ఆధ్వర్యంలో టీజీపీ డివిజన్ కార్యాలయంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఎల్-నినో ప్రభావం ఉన్నందున నీటి రాక తగ్గిపోయే ప్రమాదం ఉందని వివరించారు. ఈ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తెలుగుగంగ కాలువ కింద రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయంగా జొన్న, కొర్ర, సజ్జ, కంది వంటి ఆరుతడి పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించాలని నీటి సంఘాల ప్రతినిధులకు సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు నష్టపోకుండా ముందస్తుగా వరి వేయకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కీలక సమాచారాన్ని రైతులందరికీ చేరవేసేలా నీటి సంఘాల అధ్యక్షులు వారి వారి గ్రామాల్లో తప్పనిసరిగా చాటింపు వేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తెలుగు గంగ అధికారులు సాగునీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ వేడుకలు.





**రుద్రవరం ప్రతినిధి జులై 24 (నంది పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమం రుద్రవరం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రవరం ఏపీ మోడల్ పాఠశాల, జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల లలో జరిగిన కార్యక్రమాలు ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, హెడ్మాస్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతు విద్యార్థుల విద్యా పురోగతి, హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులు, హెల్త్ కార్డులు, పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులతో చర్చలు జరిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర,కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం , తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.అలాగే లిప్ యాప్ ద్వారా విద్యార్థుల విద్యా పురోగతితో పాటు "తల్లికి వందనం" కింద విడుదలైన రూ.15 వేల వివరాలను తల్లిదండ్రులు నేరుగా పరిశీలించే అవకాశం .కల్పించారు . అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు తల్లిదండ్రులు ఆటలు పోటీలకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ వెంకటస్వామి రెడ్డి,గ్రామ పెద్దలు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, యువరాజు,మోడల్ పాఠశాల కమిటీ చైర్మన్ ప్రసాద్, ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ , వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.





# తొలి ఏకాదశి అంతరార్థం



హైందవ సంప్రదాయంలో పండుగలకు ఎంతో విశిష్టత ఉంది. వాటిలో ముఖ్యమైనది తొలి ఏకాదశి. ఆషాఢ మాసంలో వచ్చే శుక్ల పక్ష ఏకాదశినే 'తొలి ఏకాదశి' లేదా 'శయన ఏకాదశి' అని పిలుస్తారు. ఈ రోజు నుంచే పండుగల సీజన్ మొదలవుతుంది.ఈ ఏకాదశికి సంబంధించి పురాణాలలో ప్రాచుర్యంలో ఉన్న ఒక అద్భుతమైన కథ ఉంది. ఆ కథేమిటో ఇక్కడ చూద్దాం.పూర్వం కృతయుగంలో మాంధాత అనే సూర్యవంశపు రాజు ఉండేవాడు. అతను చాలా ధర్మాత్ముడు, సత్యసంధుడు. తన ప్రజలను కన్నబిడ్డల వలె ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. అతని పాలనలో రాజ్యం సిరిసంపదలతో తులతూగేది. కానీ, ఒకసారి అతని రాజ్యంలో వరుసగా మూడు సంవత్సరాల పాటు ఒక్క చుక్క వర్షం కూడా కురవలేదు. నదులు, చెరువులు ఎండిపోయాయి. తీవ్రమైన కరువు కాటకాలు ఏర్పడ్డాయి. పంటలు పండక ప్రజలు, పశుపక్ష్యాదులు ఆకలి దప్పులతో విలవిలలాడిపోయారు. రాజ్యంలో ప్రజల కష్టాలను చూసి మాంధాత చలించిపోయాడు. "నా పాలనలో ఏదైనా తప్పు జరిగిందా? ఈ కరువుకు కారణం ఏమిటి?" అని మథనపడ్డాడు. దానికి పరిష్కారం వెతుకుతూ అడవులకు బయలుదేరాడు.

అలా వెళ్తూ వెళ్తూ అడవిలో ఎంతో మంది రుషులను, మునులను కలిశాడు. చివరికి బ్రహ్మదేవుని కుమారుడైన అంగిరస మహాముని ఆశ్రమానికి చేరుకున్నాడు. మహామునికి సాష్టాంగ నమస్కారం చేసి, తన రాజ్యంలోని కరువు పరిస్థితిని వివరించి, దానికి విరుగుడు చెప్పమని వేడుకున్నాడు.

రాజావారి బాధను విన్న అంగిరస మహాముని, తన దివ్య దృష్టితో పరిశీలించి ఇలా అన్నాడు.. "రాజా! సత్యయుగంలో ధర్మానికి నాలుగు పాదాలు ఉంటాయి. ఎవరైనా ధర్మాన్ని తప్పితే ఇలాంటి విపత్తులే వస్తాయి. అయితే దీనికి ఒక పరిష్కారం ఉంది. ఆషాఢ మాస శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే 'తొలి ఏకాదశి' అంటారు. ఈ రోజున నువ్వు, నీ ప్రజలందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి, శ్రీమహావిష్ణువును పూజించండి. దీనివల్ల మీ కష్టాలు తొలగిపోయి, రాజ్యంలో మళ్లీ వర్షాలు కురుస్తాయి" అని సలహా ఇచ్చాడు.

ముని మాటల ప్రకారం, మాంధాత మహారాజు వెంటనే తన రాజ్యానికి తిరిగి వచ్చాడు. ప్రజలందరితో కలిసి ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున నిష్ఠగా ఉపవాస దీక్షను చేపట్టాడు. శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో పూజించాడు.

రాజు, ప్రజల సమష్టి భక్తికి మెచ్చిన శ్రీహరి కరుణించాడు. రాజ్యంలో ఆకాశం మేఘావృతమై కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. ఎండిపోయిన నదులు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. కరువు తీరి, రాజ్యం మళ్లీ సుభిక్షంగా, సస్యశ్యామలంగా మారింది. ఈ రోజు నుంచే శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో ఆదిశేషునిపై శయనించి, నాలుగు నెలల పాటు యోగనిద్రలోకి వెళ్తాడని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక శుద్ధ ఏకాదశి (ఉత్థాన ఏకాదశి) నాడు ఆయన మేల్కొంటాడు. విష్ణువు యోగనిద్రలో ఉండే ఈ నాలుగు నెలల కాలాన్ని పురస్కరించుకుని సాధువులు, పీఠాధిపతులు 'చాతుర్మాస్య వ్రతం' ఆచరిస్తారు. నాటి నుంచి ఈ తొలి ఏకాదశిని ప్రజలు ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. ఈ రోజున ఉపవాసం ఉండి, దానధర్మాలు చేసి, విష్ణుమూర్తిని పూజించడం వల్ల సకల పాపాలు తొలగిపోయి, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**సేకరణ: పెరుమాళ్ళ వెంకట సురేంద్ర**
**(రుద్రవరం ప్రతినిధి)**

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో? స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు!

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు ఉద్ధృతం చేసినప్పటికీ, ఆయన రాజీనామాకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తోంది. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. "రాజీనామా చేయడం చాలా తేలికైన నిర్ణయం. కానీ ప్రజలు మాకు అధికారం ఇచ్చింది బాధ్యతలను నిర్వర్తించడానికే తప్ప, పారిపోవడానికి కాదు. మేము వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం" అని ఉన్నత స్థాయి ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో నెలకొన్న వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించడం, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంపైనే ప్రస్తుతం ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సీజేపీ విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత చర్చలు జరిపింది. ప్రభుత్వ ప్రతినిధులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# సొంత నిధులతో వ్యాపారాభివృద్ధికి తోడ్పాటును అందించిన

## నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్..







**నంద్యాల వాసుల వ్యాపార అభివృద్ధికి వడ్డీ లేని ఆర్థిక సహకారం అందించిన గోళ్ళ రాజేష్ కు జీవితాంతం ఋణపడి ఉంటామన్న వ్యాపారులు..**

**మొదటి విడతలో ఎన్నికైన ఐదు మందికి వడ్డీలేని రుణాలు 2.50,000లక్షల రూపాయల చెక్కులను గోళ్ళ రాజేష్ అందించారు..**

**వడ్డీ భారంతో దీనావస్థతో బిక్కు బిక్కు మంటూ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఊరట..**

నంద్యాల సిటీ బ్యూరో జులై 24 ( నంది పత్రిక ) ప్రస్తుతం వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వ్యాపారస్తులు కొంతమంది వ్యాపార నిర్వహణకు వడ్డీకి రుణాలు తీసుకొని ఒక వైపు వ్యాపారాలు మందగించి మరోవైపు వడ్డీలు చెల్లిస్తు కుటుంబ పోషన భారమై కొంతమంది వ్యాపారస్తులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురౌతున్న నేపథ్యంలో వారిని గుర్తించిన గోళ్ళ రాజేష్ వారిని వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనే సదుద్దేశంతో తన సొంత నిధులతో నంద్యాల వ్యాపారస్తులకు ఆర్థిక భరోసనిస్తు వారిలో ఆత్మస్థైర్యం నింపేలా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయస్తున్న గోళ్ళ రాజేష్ ను అభినందిస్తున్నారు ప్రజలు. ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కార్యక్రమాల సమన్వయకర్త రిపోర్టర్ నూర్ బాషా మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహకారాలు, అందిస్తున్న విషయం నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ విదితమేనని వడ్డీలేని ఆర్థిక సహకారం అందించడం ఇలాంటి కార్యక్రమాల వల్ల వ్యాపారం నిర్వహించే పేద, మధ్యతరగతి ప్రజలకి వడ్డీ లేని ఋణాలు అందించడం వల్ల వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి మనసుకు ఊరటనిచ్చేదే కాకుండా వారి కుటుంబాలలో సుఖసంతోషాలను,ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని వడ్డీ లేకుండా గోళ్ళ రాజేష్ తన సొంత నిధులతో 2.50,000 రెండు లక్షల 50 వేల రూపాయల ఐదు మందికి అందించారు.ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమం వ్యాపారస్తుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా సహకరిస్తుందని ఆదిశగా గోళ్ళ రాజేష్ ముందుకు వెళుతున్నారని రాబోవు కాలంలో నంద్యాల నియోజకవర్గంలోని ప్రజలకు గోళ్ళ రాజేష్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు,సహాయ సహకారాలు అందించాలని భగవంతుడు వారికి అష్టైశ్వర్యాలను ప్రసాధించాలని నంద్యాల నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వచనాలు గోళ్ళ రాజేష్ పై ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వ్యాపారాలు మందగించడం వల్ల ఇబ్బంది కరమైందని ఒకవైపు వడ్డీలు చెల్లించుకుంటూ మరోవైపు కుటుంబాన్ని భారంగా పోషించుకుంటున్నామని ఎప్పుడూ ఏ నాయకుడు కూడా తమ గోడును పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు కానీ గోళ్ళ రాజేష్ తమకు ఎలాంటి పరిచయం లేకుండా ఎలాంటి హామీలు ఎలాంటి షూరిటీలు లేకుండా తమ మీద నమ్మకం తోటి తమ వ్యాపార అభివృద్ధికి 50,000వేల రూపాయల వడ్డి లేని ఆర్థిక సహకారం అందించిన గోళ్ళ రాజేష్ కే చెల్లిందని వారికి జీవితాంతం ఋణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులందరు హనుమంతు కరి శంకర్ రావు, రజియాబి, సనావుల్లా,షేక్ ఇబ్రహీం తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.





# నంది రైతు సమైక్య నూతన కార్యాలయాన్ని పున ప్రారంభించిన

## వైసిపి నాయకులు నంది రైతు సంఘం నాయకులు...





**నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శిల్పా సహకార్ మూసివేతపై తీవ్ర ఆగ్రహం! మంత్రి ఫరూక్‌పై విమర్శల బాణాలు.. రోడ్ల వెడల్పు నష్టపరిహారంలో స్వార్థపూరిత నిర్ణయాలని ఆరోపణ.**

నంద్యాల సిటీ బ్యూరో జులై 24 ( నంది పత్రిక )

నంద్యాల రాజకీయం మరోసారి వేడెక్కింది. ఇటీవల వ్యవసాయ మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 'శిల్పా సహకార్ సూపర్ మార్కెట్'ను కూటమి నేతలు ఉద్దేశపూర్వకంగా ఖాళీ చేయించడంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శిల్పా సహకార్ ఉద్యోగుల గురించి కూటమి నేతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి ఉపాధి బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. స్థానిక కూటమి నాయకులు అపద్ధపు వాగ్దానాలు మానుకుని, తమ స్వంత కార్యకర్తల పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని హితవు పలికారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వం మరియు స్థానిక నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నడుస్తున్న శిల్పా సహకార్ సూపర్ మార్కెట్‌ను పట్టుబట్టి మూసివేయించారని ఆరోపించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...సూపర్ మార్కెట్ మూసివేత వల్ల 40 కుటుంబాలు ఉపాధి కోల్పోవడం బాధాకరమని, అయితే ఆ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే బాధ్యత పూర్తిగా శిల్పా కుటుంబానిదేనని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు ఇస్తామంటూ కూటమి నేతలు మోసపు వాగ్దానాలు చేస్తూ రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు.నంద్యాల పట్టణంలో మంత్రి ఫరూక్‌లాగా శిల్పా కుటుంబానికి భూములు, స్థలాలు లేవని విమర్శించారు. శిథిలావస్థలో ఉన్న టెక్కె వ్యవసాయ మార్కెట్ దుకాణాలను తమ సొంత నిధులతో మరమ్మతు చేయించి, అక్కడే శిల్పా సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. రోడ్ల వెడల్పు నష్టపరిహారం చెల్లింపులో అధికారంలో ఉన్నవారు స్వార్థంగా వ్యవహరించారని ఆరోపించారు. ఒకవైపు ఒక రేటు, మరోవైపు వేరొక రేటు నిర్ణయించారని, దీనివల్ల ఎక్కువ లబ్ధి మంత్రి ఫరూక్‌కే చేకూరిందన్నది వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నించారు. రోడ్ల నిర్మాణానికి స్థలాలు ఇచ్చిన వారిలో కేవలం మంత్రి ఫరూక్ మాత్రమే లేరని, అనేకమంది ప్రజలు ఉన్నారని తెలిపారు. కడప, కర్నూలు రహదారుల అనుసంధానం కోసం శిల్పా కుటుంబానికి చెందిన 6 ఎకరాల స్థలాన్ని ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మార్కెట్ యార్డ్‌లో 40 ఉద్యోగాలు ఉన్నాయని చెబుతున్న కూటమి నేతలు, ఆ ఉద్యోగాలను వెంటనే తమ సొంత కూటమి కార్యకర్తలకు కేటాయించి అధికారికంగా ప్రకటించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ పీ పీ నాగిరెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు బేక్కిం రామసుబ్బారెడ్డి, రాష్ట్ర సిఇసి మెంబర్ దేశం సుధాకర్ రెడ్డి, నంది రైతు సమైక్య సభ్యులు కొండ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి వైసిపి నాయకులు ప్రహ్లాద రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా కమిటీ సభ్యులు హరిగ్రీవాచార్యులు మరియు రైతు సంఘం నాయకులు వైసిపి నాయకులు పాల్గొన్నారు





# వెంకటాపురం హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ డే



నంది పత్రిక ఆత్మకూరు.. కొట్టాల చెరువు ఎలిమెంటరీ స్కూల్ టీచర్ వెంకటేశ్వర్లు సేవా గుణంతో వెంకటాపురం హై స్కూల్ లాస్ట్ ఇయర్ పదవ తరగతి లో 600 మార్కులకు గాను 500 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి వెయ్యి రూపాయలు ప్రైజ్ మనీ అందజేసినారు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం లో ఎంపీ శ్రీ జిల్లా ఉన్నత పాఠశాల యందు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం లో విద్యార్థినిలతో వారి తల్లుల కాళ్లు కడిగి వారి మదర్స్ తోని పూలతోనే దీవెనలు చూసుకున్నారు అలాగే విద్యార్థుల తండ్రులతోని తాడు లాగే పోటీలు నిర్వహించారు విద్యార్థులతోని పాటలు ఆటలునృత్యం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది . పోయిన సంవత్సరం 10వ తరగతిలో 600 మార్కులకు గాను 500 మార్కులు దాటిన 13 మంది విద్యార్థులకు మరియు విద్యార్థినిలకు వెంకటేశ్వర్లు టీచర్ వెయ్యి రూపాయలు బహుమతిగా ఇస్తూ వారి తల్లిదండ్రులకు విద్యార్థినీ విద్యార్థులకు శాలువాతో సన్మానం చేసి మెడల్ అందజేసినారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్కూల్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ప్రధానోపాధ్యాయ రాయలు ఉపాధ్యాయులు తదితరులు



# బండి ఆత్మకూరులోయధావిధిగా రిజిస్ట్రేషన్ సేవలు



బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 24: బండి ఆత్మకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు యధావిధిగా సాగిస్తున్నామని సబ్ రిజిస్ట్రార్ ఆదినారాయణ శు క్రవారం పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్ల సమ్మె కొనసాగుతున్నప్పటికీ రిజిస్ట్రేషన్ సేవలలో ప్రజలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవలను రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పబ్లిక్ డేటా ఎంట్రీ కౌంటర్లను ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ లను అందిస్తున్నామని తెలిపారు. ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్లు రిజిస్ట్రేషన్ తో పాటు వివిధ రకాల సేవలు అన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోవులకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయం సందర్శించి తమ పనులను పూర్తి చేసుకోవచ్చని సబ్ రిజిస్ట్రార్ నారాయణ వివరించారు.

# ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామం ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం



నంది పత్రిక ఆత్మకూరు ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామం ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం నుంచి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ మరియు సీనియర్ శాస్త్రవేత్త బాలాజీ నాయక్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రస్తుతం సాగు చేసిన పంటలు వర్షభావ పరిస్థితిలో ఉన్నందున, పంటలను కాపాడుకోవడానికి యూరియా ఒక లీటర్ నీటికి 20 గ్రాములు చొప్పున లేదా పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలపడం జరిగింది అదేవిధంగా ఇప్పటికీ ఇంకా పంటల సాగు చేయని రైతులు వాతావరణ శాఖ మరియు వ్యవసాయ శాఖ ద్వారా ఇచ్చినటువంటి ముందస్తు సమాచారాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలని తెలపడం జరిగింది. ఆగస్టులో కురిసే వర్షాలకి కొర్ర, కంది లాంటి పంటలు సాగు చేసుకోవాలని, సెప్టెంబర్ మాసంలో కురిసే వర్షాలకి జొన్న, ఉలవలు లాంటి పంటలు వేసుకోవాలని, అక్టోబర్ మాసంలో కురిసే వర్షాలకు మినుము, ప్రొద్దుతిరుగుడు, శనగ లాంటి పంటలు వేసుకోవాలని అలాగే నవంబర్లో అయితే కుసుమ వంటి పంటలు సాగు చేసుకోవాలని తెలపడం జరిగింది. అదే విధంగా లిమండల వ్యవసాయ అధికారి కే. హేమలత మాట్లాడుతూ ప్రస్తుతం చెరువు కింద ఉన్నటువంటి గ్రామాల్లో వరి పంట సాగు చేయరాదని, వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు వర్షాలు తక్కువగా ఉన్నాయని కాబట్టి వరి పంట బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన మినుము, పెసర, జొన్న, కొర్ర, సజ్జ వంటి తక్కువ కాలపరిమితి మరియు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు వేసుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా పంటలు సాగు చేసి ఉన్న రైతులు తప్పనిసరిగా లిపంటల భీమా నమోదు చేయించుకోవాలని దానికి ఈనెల 31 వ తారీకు చివరి తేదీ అని తెలపడం జరిగింది. అలాగే పంటల సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని చెప్పి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగ ఉమా మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ కుమార్, గ్రామ రెవిన్యూ అధికారి శాలి సాహెబ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులకు చంద్రబాబు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండ





## మెట్టుపల్లిలో ఘనంగా ఉచిత వేరుశనగ విత్తనాలు, యూరియా పంపిణీ రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తాం.. డోన్ ఎమ్మెల్యే కోట్ల

నందిపత్రిక -ప్యాపిలి రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ ఆహ్వానం మేరకు ప్యాపిలి మండలం మెట్టుపల్లె గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఉచిత యూరియా, వేరుశనగ విత్తనాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ ... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

"డోన్ నియోజకవర్గంలోని ప్రతి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతాంగానికి సాగుకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం నిరంతరం అందిస్తుందని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి,డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక , ఏడిఏ సునీత, టిడిపి మండల అధ్యక్షులు సుదర్శన్, సీమ సుధాకర్ రెడ్డి,శ్రీనివాసులు, రాజా నారాయణ మూర్తి, ఖాజా పీర్,రామకృష్ణ, కొంగనపల్లె మధు,నాగేంద్ర, ప్రసాద్ రెడ్డి, రమేష్ గౌడ్,కమతం భాస్కర్ రెడ్డి,తహసీల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఏవో రాజేష్, ఏపీఓ శ్రీవిద్య, వీఆర్వో వంశీ గ్రామస్థులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ సంపూర్ణ ఆరోగ్యంతో బయటకు రావాలని కోరుతూ వినాయకునికి సాయిబాబాకు 101 టెంకాయలను కొట్టిన కూడా చైర్మన్ శెట్టి వెంకటేశ్వర్లు






కర్నూలు సిటీ నందిపత్రిక తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు హిందూపురం శాసన సభ్యులు తెలుగు చలనచిత్ర కథానాయకులు నందమూరి బాలకృష్ణ ఇటీవల సినిమా షూటింగ్స్ సందర్భంగా ప్రమాదానికి గురి కావడం జరిగినది వారికి వైద్యులు శస్త్ర చికిత్స చేసి ఉన్నందున వారు త్వరగా కోలుకొని బయటకు రావాలని కోరుతూ కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పి నాగరాజు యాదవ్ కర్నూలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొరకంచి రవికుమార్ నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు నంది మధు పెరపోగు రాజు ఆర్య శంకర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఈరోజు వినాయక ఘాట్ దగ్గర చేరుకొని వినాయకునికి బాబాకు పూజలు నిర్వహించి అనంతరము101 కొబ్బరికాయలను కొట్టడం జరిగినది. అనంతరము వారు పత్రిక మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వారసులుగా నందమూరి బాలకృష్ణ అన్ని పాత్రలను పోషించి అభిమానులు ప్రజల మన్ననలు పొందుతున్నారని అంతేకాకుండా వారు ప్రజా జీవితంలో మూడు పర్యాయములు శాసనసభ్యులుగాను బసవతారకం మెమోరియల్ ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గాను సేవలు అందిస్తున్నారని అటువంటి వారు నేడు ప్రమాదానికి గురి కావడంతో ఎంతో ఆందోళన చెందుతున్నామని వారు త్వరలో సంపూర్ణ ఆరోగ్యవంతులై తిరిగి బయటకు వచ్చి యధాతథంగా తమ సేవలను ప్రజలకు అందించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు, అటు సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా తండ్రిగారి యొక్క వారసత్వాన్ని పునికి పుచ్చుకొని హిందూపురం నియోజకవర్గం ప్రజలకు సేవలు అందించుచున్న నందమూరి బాలకృష్ణ ఈ ప్రమాదం కావడం ఎంతో బాధ కలిగించిందని వారు పార్టీలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని సేవలందించుచున్నారని అందు వల్ల సకల దేవతలు భగవంతుడు నందమూరి బాలకృష్ణ కి సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి వారు యధాతథంగా తన దైనందిన కార్యక్రమాలలో పాలుపంచుకునే ఆశీర్వదించాలని కోరు తున్నామన్నారు.

ఎందుకు వచ్చింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కె నాగేంద్ర కుమార్ ఎల్వీ ప్రసాద్ జేమ్స్ సోంశెట్టి నవీన్ లక్ష్మయ్య వెంకట్ రాముడు జై తిరుపాల్ బాబు హనుమంతరావు చౌదరి సత్రం రామకృష్ణుడు బి ప్రవీణ్ బజార్ అన్న నాగార్జున చౌదరి డాక్టర్ ప్రవీణ్ సయ్యద్ మహేష్ గౌడు రవిచంద్ర శర్మ జలీల్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# మన పిల్లల భవిష్యత్ మన చేతుల్లోనే...!



జూపాడుబంగ్లా: జులై:24: (నంది పత్రిక) మండల వ్యాప్తంగా మెగా పేరెంట్స్ డే నిర్వహించడం జరిగింది. ప్రతీ విద్యార్థినీ తమ తమ బాధ్యత మరువరాదనీ విద్యా విలువలు పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ ప్రత్యేక సమావేశం లో ఆయన విద్యార్థిని ల నుద్దేశించి ఎంఈఓ చిన్న మద్దిలేటి మాట్లాడుతూ తల్లి తండ్రులు మీపై ఎంతో ఆశ పెట్టుకుని చదివిస్తున్నారని వారి ఆశలు ఆశయాలు నిజం చేయాలి అంటే నేటి సమాజం లో టీవీ సెల్ ఫోన్ లకు దూరంగాుము ఉండాలన్నారు. చక్కగా చదువుకుని విజన్ విజ్ఞాన బాట లో నడవాలన్నారు. శ్రద్ధ గాం చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. పేరెంట్స్ సలహాలు సూచనలు ఈ సందర్భంగా స్వీకరించడం జరిగింది. మంచి అలవాట్లతో స్వచ్ఛ భారత్ సంకల్పం తో విజయాలు సాధించి విద్యా రంగంలో గొప్ప పేరు తీసుకు రావాలి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై నిరంతరం పాఠశాలలతో సమన్వయం చేసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లుల ఖాతాలో నేరుగా నగతు జమ చేయడం ద్వారా విద్యకు ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇంటర్ విద్య కు కూడా తల్లికి వందనం పథకం కొనసాగించడం విశేషం అన్నారు. అందుకే ఈ ప్రభుత్వం ప్రోత్సాహం విద్య ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఎం ఈ ఓ చిన్న మద్దిలేటి అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.




## పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

### మెగా పేరెంట్స్ మీటింగ్లో ఎంఈఓ బ్రహ్మం నాయక్




నంద్యాల సిటీ బ్యూరో జులై 24 ( నంది పత్రిక ) పొట్టి శ్రీరాములు పురపాలక ఆదర్శ ప్రాథమిక పాఠశాల నూనెపల్లె నంద్యాల ప్రధానోపాధ్యాయుడు జి గాలయ్య ఆధ్వర్యంలో జరిగినమెగా పేరెంట్స్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నంద్యాల మండలం విద్యాధికారి బ్రహ్మం నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించిందని వాటిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు చక్కగా ఉపయోగించుకొని విద్యార్థుల ప్రగతికి పాటుపడాలని సూచించడం అయినది. పాఠశాల అభివృద్ధికి గ్రామంలోని పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని విద్యార్థుల యొక్క రోలు పెంచాలని, ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ షూస్ ,బెల్టు ,సాక్సులు విద్యా కానుకలుగా ఇస్తుందని ,అదేవిధంగా విద్యార్థులు శారీరక అభివృద్ధి కోసం పౌష్టికాహారాన్ని అందిస్తూ వారంలో ఐదు రోజులు గుడ్లు, మూడు రోజులు చిక్కిలు, మూడు రోజులు రాగి జావా ఇచ్చి శారీరక అభివృద్ధికి ఉపయోగపడుతుందని సూచించారు. ప్రతి తల్లిదండ్రి మీ సెల్ ఫోన్ లో లీప్ యాప్ ను ఇన్స్టాల్ చేయుటకు విద్యార్థి పెన్ నెంబర్ మరియు పుట్టిన తేదీ తో లాగిన్ కచ్చితంగా కావాలని తెలియచేశారు . విద్యార్థులకు లీప్ యాప్ లో వచ్చే వీడియోలు చూపించాలని విద్యార్థి యొక్క మార్కులు అటెండెన్స్ లీప్ యాప్ లో తల్లిదండ్రులు చూడవచ్చని తెలియజేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి గాలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు ఒక గంట ఉదయము సాయంత్రము హోంవర్క్ చేయించుటలో తల్లిదండ్రులు సహకరించాలని సూచించడం అయినది .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ డాక్టర్ గారైన యశోద మేడం మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు, అవసరం మేరకు మెడిసిన్ ఇచ్చారు. విద్యార్థులు మరియు తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి సామూహిక భోజనం చేశారు.విద్యార్థి తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, ఎంఈవో చేత బహుమతులు ఇప్పించి కార్యక్రమం ముగించడమైనది .



# తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమన్వయం అవసరం

### - ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణి



కొత్తపల్లి – నంది పత్రిక: తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమన్వయం ఎంతో అవసరమని ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవి నందు ప్రిన్సిపాల్ క్రిష్ణాబాయి ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్కు తెలియజేస్తే పరిష్కారం అవుతాయన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సమన్వయం ఉన్నప్పుడే విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహద పడినవారు అవుతారన్నారు. విద్యార్థులుకూడా విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటరమణ, గోకవరంలో జెడ్పీహెచ్ఎస్ నందు హెచ్ఎం సుబ్బారాయుడు, దుద్యాల గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ నందు సుబ్బారెడ్డి. ముసలి మడుగు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హెచ్ఎం వేంకటేశ్వర్లు, అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముసలిమడుగు పాఠశాలనందు చదువుతూ పాముకాటుకు గురై చనిపోయిన పాతమాడుగుల గ్రామనికి చెందిన విద్యార్థి రామ్చరణ్ తల్లికి ముసలిమడుగు గ్రామస్తుడు ఎంఎంజీ అబ్దుల్లా రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, నాగంపల్లి సొసైటీ చైర్మన్నాగేశ్వరరావు యాదవ్, పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఆస్పరిలో హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



కర్నూల్ సిటీ నంది పత్రిక జూలై 25వ తేదీన ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించనున్న "సంజీవని" కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న నేపథ్యంలో భద్రతా, ఇతర ఏర్పాట్లను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వాహనాల పార్కింగ్ ప్రాంతం, ప్రజల రాకపోకల మార్గాలు, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని, విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.ఈ పరిశీలనలో కర్నూలు ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణ మోహన్ , డీఎస్పీలు, సిఐ లు, సంబంధిత పోలీసు అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీని తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

బేతంచెర్ల మండలం కొలుములపల్లె గ్రామంలో శుక్రవారం నీట్ పేపర్ లీకేజీని తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ టార్చ్లైట్లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఢిల్లీలో శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై, పోలీసులు బీభత్సం సృష్టిస్తూ అమానుషంగా, లాఠీచార్జ్ చేసిన ఘటనను ఖండిస్తూ నిరసన కారులు ప్లకార్డులు ప్రదర్శించి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మధు శేఖర్, రైతు సంఘం బేతంచెర్ల మండల నాయకులు వీరేలి రామయ్యలు మాట్లాడుతూ, దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడిన నీట్ పేపర్ లీకేజీ, దేశ విద్యా వ్యవస్థపై తీవ్రమైన దాడి అని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల కష్టాన్ని, తల్లిదండ్రుల ఆశలను నీరుగార్చిందని విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షలలో పారదర్శకత పూర్తిగా దెబ్బతిన్నదని, పేపర్ లీకేజీకి పాల్పడిన వారిని మాత్రమే కాకుండా, దీనికి బాధ్యత వహించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారిని ఏ మాత్రం ఉపేక్షించ కూడదని అన్నారు.అలాగే, తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై,పోలీసులు బీభత్సం సృష్టిస్తూ విచక్షణా రహితంగా లాఠీచార్జ్ చేయడం, అత్యంత హేయమైన చర్య అని అన్నారు. విద్యార్థుల గొంతును అణచి వేయడానికి బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రశ్నించే వారిని అణచివేయడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను దాచలేరని పేర్కొన్నారు.నీట్ పేపర్ లీకేజీపై స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు నిర్వహించి, బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వన్నూరు, శేఖర్, రాముడు, రామకృష్ణ, గోపాల్, భీష్మన్న, మద్దయ్య, రామాంజనేయులు, పాపారాయుడు, మహేష్, నాగేశం, నాగభూషణం, పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత





**1,500 మంది పోలీసులతో పటిష్ట భద్రత.**

**సెక్టర్ల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేసిన... ఎస్పీ**

**డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్, మఫ్టీ పోలీసు బృందాలు అప్రమత్తంగా ఉండాలి.**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** జూలై 25వ తేదీన ఆస్పరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "సంజీవని" కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆస్పరి మండల కేంద్రం లో శుక్రవారం సెక్టర్ల వారీగా దిశానిర్దేశం చేశారు. ప్రతి పోలీసు అధికారి, పోలీసు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం 1,500 మంది పోలీసు సిబ్బందిని భద్రతా విధుల్లో నియమించారు. వీరిలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9 మంది డీఎస్పీలు, 34 మంది సీఐలు, 76 మంది ఎస్సైలు, 226 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 353 మంది కానిస్టేబుళ్లు, 95 మంది మహిళా పోలీసులు, 127 మంది హోంగార్డులు, 30 మంది మహిళా హోంగార్డులు, ఏఆర్, ఏపీఎస్పీ, స్పెషల్ పార్టీ సిబ్బంది , ఇతర జిల్లాల పోలీసులు ఉన్నారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీఐపీ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, మఫ్టీ పోలీసు బృందాలు ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా , శ్రీ కృష్ణ మోహన్ , డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 27 నుండి చౌడేశ్వరి అమ్మవారి శాఖంబరి ఉత్సవాలు



**బనగానపల్లె జులై 24నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు జూలై 27 వ తేదీ నుండి 29 వతేదీ వరుకు అమ్మవారి శాఖంబరి ఉత్సవాలు నిర్వహించుచున్నట్లు ఆలయ ఈవో అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 27 నుండి 29 వరకు శాకాంబరీ ఉత్సవములు మరియు జూలై 31 వ తేదీన అమ్మవారి చీర–సారె కార్యక్రమము, ఆగస్టు 12 వ తేదీన అమ్మవారి జయంతి వేడుకలు, ఆగస్టు 21 వ తేదీన సామూహిక కుంకుమార్చన( వరలక్ష్మి వ్రతం) కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో కార్యకమానికి రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి . సి జనార్ధన రెడ్డి ని వారి సతీమణి ఇందిరారెడ్డి ని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ .శ్రీనివాస రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీ.వీ. కుమార్ రెడ్డి , ఆలయ అర్చకులు మరియు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి వారిని ఉత్సవాలకి ఆహ్వానించడం జరిగినది. భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండ తగిన ఏర్పాట్లు చెయ్యాలి అని మంత్రి వారికీ సూచనలు చెయ్యడం జరిగింది.

## నీట్ పేపర్ లీకేజికి భాద్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీ నామా చేయాలి.

**బేతంచెర్ల జులై 24 ( నంది పత్రిక )** బేతంచెర్ల మండలం కొలుములపల్లె గ్రామంలో శుక్రవారం నీట్ పేపర్ లీకేజీని తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ టార్చ్‌లైట్లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఢిల్లీలో శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై, పోలీసులు బీభత్సం సృష్టిస్తూ అమానుషంగా, లాఠీచార్జ్ చేసిన ఘటనను ఖండిస్తూ నిరసన కారులు ప్లకార్డులు ప్రదర్శించి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మధు శేఖర్, రైతు సంఘం బేతంచెర్ల మండల నాయకులు వీరేలి రామయ్యలు మాట్లాడుతూ, దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడిన నీట్ పేపర్ లీకేజీ, దేశ విద్యా వ్యవస్థపై తీవ్రమైన దాడి అని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల కష్టాన్ని, తల్లిదండ్రుల ఆశలను నీరుగార్చిందని విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో పారదర్శకత పూర్తిగా దెబ్బతిన్నదని, పేపర్ లీకేజీకి పాల్పడిన వారిని మాత్రమే కాకుండా, దీనికి బాధ్యత వహించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారిని ఏ మాత్రం ఉపేక్షించ కూడదని అన్నారు. అలాగే, తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై,పోలీసులు బీభత్సం సృష్టిస్తూ విచక్షణా రహితంగా లాఠీచార్జ్ చేయడం, అత్యంత హేయమైన చర్య అని అన్నారు. విద్యార్థుల గొంతును అణచి వేయడానికి బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రశ్నించే వారిని అణచివేయడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను దాచలేరని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీపై స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు నిర్వహించి, బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వన్నూరు, శేఖర్, రాముడు, రామకృష్ణ, గోపాల్, భీష్మన్న, మద్దయ్య, రామాంజనేయులు, పాపారాయుడు, మహేష్, నాగేశం, నాగభూషణం, పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ నిరసన ర్యాలీ & ఓబిసి జిల్లా స్థాయి సమావేశం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ మరియు కాంగ్రెస్ ఎంపీలు, నాయకులు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు కేంద్ర ప్రభుత్వ ప్రేరణతో జరిపిన అమానుష లాఠీచార్జిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీలను ఆదేశించడమయినది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రేపు 25-07-2026 తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరుగును. అనంతరము ఓబీసీ సెల్ జిల్లా స్థాయి సమావేశము ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు అధ్యక్షతన జరుగును. ఈ కార్యక్రమములకు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఓబీసీ సెల్ జాతీయ సమన్వయకర్త రుద్ర సంతోష్ కుమార్ , రాష్ట్ర ఓబిసి సెల్ చైర్మన్ సొంటి నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరవుదురు. కనుక ఈ కార్యక్రమమునకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, సిటీ కాంగ్రెస్, పార్టీ అనుబంధ విభాగాలైన జిల్లా ఓబిసి సెల్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్, కిసాన్ కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, సేవాదళ్, లీగల్ సెల్, కల్చరల్ సేల్, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు కోరడమైనది.

## పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ ప్రకాష్ నగర్ నందు, టంగుటూర్ ప్రకాష్ నగర పాలక ఉన్నత పాఠశాల యందు "తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం" లో పాల్గొన్న కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మరియు స్కూల్ హెడ్ మాస్టర్ ఖజా హుస్సేన్ ఇతర టీచర్లు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు .ఈ సంధర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించాలన్న సంకల్పంతో మన కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ,ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ముఖ్యంగా ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించి విద్యాభివృద్ధికి నిధులు మంజూరు చేయడంజరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యావంతుడైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నేపథ్యంలో రెండేళ్ల కూటమి పాలనలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయని వారు కొనియాడారు. నేడు మనం జరుపుకుంటున్న 'మెగా పేరెంట్–టీచర్స్ మీటింగ్ ఒక పండుగలాగా జరుగుతుంది. పండుగ వాతావరణం లాగా ఉంది. ప్రతి ఇంట్లో ఇది ఒక పండుగలా భావిస్తున్నారు. నిన్న చూశాము తల్లికి వందనం ఏ ఇంట్లో కూడా డబ్బు లేదని చదువులు ఆపకూడదని ప్రతి బిడ్డకు తల్లికి వందనం కింద నిధులు అందజేయడం జరిగింది. విద్యాభివృద్ధికి మన ప్రభుత్వం ఎలా కృషి చేస్తుందన్నది అన్నారు.

## పలుకూరు వైసీపీ నాయకునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**బనగానపల్లె జులై 24 నందిపత్రిక** బనగానపల్లె మండలం పలుకూరు గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు శనివారపు దస్తగిరి రెడ్డి కుమారుడు శనివారపు చైతన్య రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురి అయి చికిత్స పొంది డిశ్చార్జ్ కావడంతో వారి శుక్రవారం మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరెడ్డి అంబటి రవిరెడ్డి,గుండం భాస్కర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,కామిని బాలుడు,వెంకటేశ్వర్లు, శివ కృష్ణ,మాజీ సర్పంచ్ జాను తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలం






## మెగా పీటీఎం 4.0లో తహసీల్దార్ క్రాంతి కుమార్,

**ఖాజీపేట, నంది పత్రిక ప్రతినిధి జూలై 24:** ఖాజీపేట మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ (పీవస్త్రు గ్రూపీ) 4.0 కార్యక్రమం శుక్రవారం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖాజీపేట తహసీల్దార్ క్రాంతి కుమార్, ఎంపీటీసీ–3 డి.ఎస్. చంద్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం, విద్యా ప్రమాణాలపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా తీర్చిదిద్దాలంటే నాణ్యమైన విద్యతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని తహసీల్దార్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పీటీఎం కార్యక్రమాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సమన్వయాన్ని పెంపొందించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని ఎంపీటీసీ డి.ఎస్. చంద్ర భాస్కర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ డి.ఎస్. కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోల్స్ హైస్కూల్లో మెగా పీటీఎం- పేరెంట్స్ టీచర్ మీట్ సక్సెస్ కార్యక్రమంలో పాల్గొన్న బీఎస్పీ పార్టీ కర్నూలు ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** జూలై 24 మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భముగా హాజరైన తల్లిదండ్రులు పెద్దలు మరియు విద్యార్దులకు మెనూ ప్రకారము భోజనము వడ్డించు సమయములో అదనముగా కలగలపు కూరగాయల కూర తప్పనిసరిగా వండి వడ్డించవలెను అని ఈ కూర శుభదిన్ భోజన్ పేరున జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్ పి రాజారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్,కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సెక్రటరీ ఆర్.ఈ అనిల్ నాథ్ మరియు పూర్వ విద్యార్థులైన పి విజయ్ కుమార్, హనుమంత రెడ్డి , జి అరుణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం , పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు

**పాల్గొని విద్యార్థులారా, విజయానికి ఐదు మెట్లు ఉన్నాయి:**

1)పెద్ద లక్ష్యం పెట్టుకోండి. 2)ప్రతిరోజూ క్రమశిక్షణతో చదవండి. 3)సమయాన్ని వృథా చేయకండి. 4)ఉపాధ్యాయులను గౌరవించండి. 5)మీపై మీకు నమ్మకం ఉంచుకోండి.

మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారు. వారి కష్టానికి ప్రతిఫలం మీరు బాగా చదివి, మంచి పౌరులుగా ఎదగడమే. ప్రతిరోజూ కొత్త విషయం నేర్చుకోండి, మంచి పుస్తకాలు చదవండి, మొబైల్‌ను అవసరమైనంత మాత్రమే ఉపయోగించండి, సమయాన్ని విలువైనదిగా భావించండి. మీలో ప్రతి ఒక్కరిలోనూ ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంది. మీపై మీకు నమ్మకం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరు అని వక్తలు బోధించారు ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



## గుంతకల్లు-బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్లు.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఆంధ్రప్రదేశ్‌లోని కీలకమైన రైల్వే జంక్షన్ గుంతకల్లు మీదుగా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గుంతకల్లు-బళ్లారి సెక్షన్‌లో మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. ఈ విస్తరణ పనుల కోసం మొత్తం రూ.1,264 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. ఈ మల్టీట్రాక్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని మూడు జిల్లాల గుండా వెళుతుంది. దీని ద్వారా భారతీయ రైల్వే నెట్‌వర్క్ సుమారు 46 కిలోమీటర్ల మేర విస్తరించనుంది. 2028-29 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కొత్త లైన్ల నిర్మాణం వల్ల దాదాపు 99 గ్రామాలకు మెరుగైన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాంతాల్లోని సుమారు 7 లక్షల మంది ప్రజలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. అంతేకాకుండా, బళ్లారి కోట, శ్రీ కుమార స్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలకు రైలు సౌకర్యం మరింత మెరుగుపడుతుంది.

గుంతకల్లు-బళ్లారి మార్గం ఇనుప ఖనిజం, డోలమైట్, సున్నపురాయి, ఉక్కు, బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు వంటి నిత్యావసర సరుకుల రవాణాకు అత్యంత కీలకమైనది. ఈ లైన్ల సామర్థ్యం పెంచడం ద్వారా ఏటా అదనంగా 16.22 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఈ మార్గంలో రద్దీ తగ్గి, రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయి.

# క్లాస్ టాపర్లకు బంపర్ ఆఫర్.. ప్రతిభ కనబరిస్తే తల్లిదండ్రులతో కలిసి 'ఫ్లైట్' ఎక్కించేస్తా!






**నంద్యాల 19వ వార్డు టీడీపీ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) అపూర్వ వాగ్దానం**

**పొన్నాపురం, బసవతారక నగర్ (పొన్నాపురం కాలనీ) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సువర్ణావకాశం**

**1వ తరగతి నుండి 10వ తరగతి టాపర్లు, వారి తల్లిదండ్రులతో కలిపి మొత్తం 45 మందికి స్వంత ఖర్చులతో విమాన ప్రయాణం**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు సరికొత్త ప్రోత్సాహం**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 24 ( నంది పత్రిక )** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, వారిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపేందుకు నంద్యాల 19 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఒక అద్భుతమైన చారిత్రాత్మక వాగ్దానం చేశారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులు కూడా ఆకాశమంత ఎత్తుకు ఎదగాలనే ఆశయంతో ఆయన ఒక వినూత్న ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించారు. నంద్యాల 19వ వార్డు పరిధిలోని పొన్నాపురం మరియు పొన్నాపురం కాలనీలో ఉన్న ఎంపీపీ స్కూల్ (బసవతారక నగర్ పొన్నాపురం కాలనీ), అలాగే పొన్నాపురంలో ఉన్న హైస్కూల్ నందు ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులకు ఈ పోటీ వర్తిస్తుంది. ఈ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు బాగా చదివి, పబ్లిక్ ఎగ్జామ్స్ మరియు వార్షిక పరీక్షల్లో ఎవరైతే తమ క్లాస్ టాపర్ గా (ప్రథమ స్థానం) నిలుస్తారో, ఆ విద్యార్థులను అపూర్వ బహుమతి వరించనుంది. ఈ టికెట్లను మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగా విజేతలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు

**సొంత నిధులతో విమాన ప్రయాణం:** ప్రతి క్లాస్ టాపర్ గా నిలిచిన విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులు ఇద్దరిని (మొత్తం ముగ్గురిని) షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) గారు తమ సొంత నిధులతో విమానం (ఫ్లైట్ ) ఎక్కించి ప్రయాణం చేయిస్తారు. ఇలా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం 15 మంది ఉత్తమ విద్యార్థులు మరియు వారి 30 మంది తల్లిదండ్రులను కలిపి.. మొత్తం 45 మందికి ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించనున్నారు. ఈ సందర్భంగా 19 వార్డ్ టీడీపీ ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఎందులోనూ వెనుకబడకూడదని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రాణించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విమాన ప్రయాణం అనేది ఈ విద్యార్థుల జీవితాల్లో ఒక గొప్ప మధుర జ్ఞాపకంగా మిగిలిపోవడమే కాకుండా, మిగిలిన విద్యార్థుల్లో సైతం పోటీ తత్వాన్ని, చదువుపై మరింత శ్రద్ధను పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డులోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. టీడీపీ నేత మున్నా చేసిన ఈ వినూత్న ప్రకటనపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జనార్దన్ గౌడ్, వార్డు సెక్రటరీ కోడూరు పుల్లయ్య, కోడూరు శీను, జగదీష్ ప్రసాద్ గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ మా భాష, కాజా శంకర్, నాగేశం, అబ్దుల్లా, గొల్ల రమణ తదితరులు పాల్గొన్నారు



# నీట్ అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకులపై చంద్రబాబుపవన్‌జగన్ మౌనం ఎందుకు? విద్యార్థుల ప్రాణాల కంటే ఓట్లే ముఖ్యమా?

**కాంగ్రెస్ నేత బండి జకరయ్య ప్రశ్న**



**కడప, జూలై 24, 2026:** దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, వరుసగా వెలుగులోకి వస్తున్న పరీక్షా ప్రశ్నాపత్రాల లీకులు, విద్యార్థుల జీవితాలతో జరుగుతున్న చెలగాటంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇప్పటివరకు నోరు మెదపకపోవడం అత్యంత బాధాకరమని కడప అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బండి జకరయ్య తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నీట్ పరీక్షల అవకతవకలు, వరుస ప్రశ్నాపత్రాల లీకులు దేశ విద్యా వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అనుమానాలను కలిగించాయని అన్నారు. ఈ ఘటనల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నప్పటికీ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ నాయకులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.జంతర్ మంతర్, న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల న్యాయం కోసం నిరసనలు కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష నాయకులు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థుల ఓట్లు, తల్లిదండ్రుల ఓట్లు కావాలి కానీ, వారి సమస్యలపై మాత్రం స్పందించరా అని ఆయన ప్రశ్నించారు. దేశంలో పరీక్షా వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ప్రశ్నాపత్రాల లీకులు వరుసగా చోటుచేసుకుంటున్నాయని, ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పన్నెండు సంవత్సరాలలో 152కు పైగా పరీక్షా ప్రశ్నాపత్రాల లీకులు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఈ పరిణామాల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల అక్రమాలు, ఒత్తిళ్లు, అనిశ్చిత పరిస్థితుల కారణంగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అనేక మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని, పలుచోట్ల కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన పరిస్థితుల్లో కూడా కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు రాజీనామా చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన కాలంలో జాతీయ స్థాయిలో పరీక్షా వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతినే విధంగా వరుస ప్రశ్నాపత్రాల లీకులు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.నీట్ పరీక్షల అక్రమాలపై సమగ్ర, నిష్పాక్షిక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున బండి జకరయ్య డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే దేశ భవిష్యత్తును కాపాడటమని ఆయన పేర్కొన్నారు.న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్తంగా జరుగుతున్న నీట్ (చీజుజు) పరీక్షల అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనకు మద్దతుగా శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా విద్యార్థులను కలవరపెడుతున్న నీట్ పరీక్షల వివాదం, ప్రశ్నాపత్రాల లీకేజీలు, విద్యార్థుల ఆందోళనలపై ఇప్పటి వరకు స్పష్టమైన ప్రకటన చేయకపోవడం బాధాకరమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడినా, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నా, వేలాది మంది విద్యార్థులు న్యాయం కోసం రోడ్లపైకి వచ్చినా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ నాయకులు స్పందించకపోవడం విచారకరమన్నారు. ఎన్నికల సమయంలో మాత్రం విద్యార్థుల ఓట్లు, తల్లిదండ్రుల మద్దతు కోరే నాయకులు, ఇలాంటి కీలక సమయంలో మౌనం పాటించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ విద్యార్థుల హక్కుల కోసం, పారదర్శకమైన పరీక్షా విధానం కోసం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, దానిని రాజకీయాలకు అతీతంగా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వానిదని పేర్కొన్నారు.దేశంలో పరీక్షల నిర్వహణపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని, ప్రశ్నాపత్రాల లీకేజీలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై వేగవంతమైన దర్యాప్తు జరిపి చట్టప్రకారం శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పాలనలో దేశ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అనేక సంస్కరణలు అమలయ్యాయని, ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని కేంద్ర ప్రభుత్వం తొలగించాలని కోరారు. యువతకు న్యాయం చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో కేకేసి జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు కేకేసి నగర చైర్మన్ డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్ జాబిర్ అలీ (43వ. డివిజన్ ఇంచార్జ్) వన్నూరు సాబ్ పాల్గొన్నారు.

# దీబగుంట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (మెగా పీటీమ్ 4.0)"





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**సమావేశం అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి ఫరూక్**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 24 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) ఆవరణలో శుక్రవారం నాడు సమగ్ర శిక్ష మరియు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు అనే నినాదంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీమ్ 4.0) కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉపాధ్యాయులు-తల్లిదండ్రులు సమన్వయంతో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశం ముగిసిన అనంతరం మంత్రి ఫరూక్ పాఠశాల విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి, వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కూర్చొని ఎంతో ఆత్మీయంగా మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, వంట ఏ విధంగా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రివర్యులు స్వయంగా తమతో కలిసి భోజనం చేయడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి. నాగలక్ష్మి , మండల ఉపాధ్యక్షులు పి. జనార్ధన్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి కరీం సాబ్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, ఉర్దూ స్కూల్ ఇన్స్పెక్టర్ అస్మద్దీన్ , ఈఈ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీఓ టి. శివప్రసాద్ , డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సుబ్బయ్య , పంచాయితీ సెక్రటరీ సుబ్బయ్య, ప్రముఖ కళాకారుడు ఎం. శంభుప్రసాద్, దీబగుంట్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గడువుకు రెండేళ్ల ముందే.. బంగ్లాదేశ్ అధ్యక్షుడు రాజీనామా



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తన పదవికి రాజీనామా చేశారు. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మరో రెండేళ్ల సమయం ఉండగానే ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, అనారోగ్య కారణాల వల్లనే ఆయన పదవి నుంచి తప్పుకున్నారని స్థానిక మీడియా వెల్లడించింది. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వంతో విభేదాలు, మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఉన్న సన్నిహిత సంబంధాలే ఈ రాజీనామాకు ప్రధాన కారణాలని తెలుస్తోంది. 2024లో విద్యార్థి ఉద్యమం నేపథ్యంలో అధికారాన్ని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా, డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వస్తానని ఇటీవలే ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే అధ్యక్షుడు రాజీనామా చేయడం గమనార్హం. 2023లో షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ మద్దతుతో షహబుద్దీన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత, ఆ నాటి పాలనకు సంబంధించి కీలక రాజ్యాంగ పదవిలో కొనసాగుతున్న చివరి వ్యక్తి ఆయనే. ఆయన పదవీకాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ముందుగానే తప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. షేక్ హసీనా పదవీచ్యుతురాలైనప్పటి నుంచి షహబుద్దీన్ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు గతంలోనే సంకేతాలిచ్చారు. తాజాగా ఆయన రాజీనామా చేయడంతో, బంగ్లాదేశ్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం పార్లమెంట్ స్పీకర్ హఫీజుద్దీన్ అహ్మద్ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# వన్ హెల్త్ కార్యక్రమం లో "బ్రుసెల్లోసిస్ ఔట్ బ్రేక్ ప్రజెంటేషన్" లో కర్నూల్ కు ప్రథమ బహుమతి...

**అభినందనలు తెలిపిన అడిషనల్ డీఎంఈ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ**



**కర్నూలు సిటీ నందిపత్రిక** సమగ్ర ఆరోగ్య కార్యక్రమం "వన్ హెల్త్" లో భాగంగా విజయవాడలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో "బ్రుసెల్లోసిస్ ఔట్ బ్రేక్ ఇన్వెస్టిగేషన్ ప్రజెంటేషన్" లో కర్నూలు టీమ్ కి ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. ఈ టీంలో కర్నూలు మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ మెంటార్లు గా డీఎస్ఓ విశ్వేశ్వర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ కార్తిక లక్ష్మి ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్ ఇన్వెస్టిగేషన్ ప్రజెంటేషన్ లో పాల్గొనటం జరిగింది. విజయవాడలో జరిగిన ట్రైనింగ్ కార్యక్రమము గత మూడు నెలలుగా దఫ దఫాలుగా నిర్వహించి చివరి షెడ్యూలు ఈ నెల 21 నుండి 23 వరకు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా . శరణ్య కూడా పాల్గొనటం జరిగింది. కర్నూలు మెడికల్ కాలేజీ వైద్యులు మెంటార్లుగా ఉన్న బృందానికి ప్రథమ బహుమతి రావడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాన్ని అభినందన తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు అధిపతి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిందియా శుభప్రద వారి విభాగపు ప్రొఫెసర్ డా. వాల్మీకి శ్రీనివాస్, అసోసియేట్ ప్రఫెసర్ డా.రేణుక బృందం ప్రిన్సిపాల్ ని కలవడం జరిగింది. విజయవాడ లో వన్ హెల్త్ కార్యక్రమ సమగ్ర ప్రతిస్పందన క్షేత్ర ఎపిడెమియాలజీ కార్యక్రమం (ఇంటిగ్రాటెడ్ రెస్పాన్స్ ఫీల్డ్ ఇపుడేమిలజీ ప్రోగ్రాము – ఫెపోహ్ ) ను సెక్టార్కనెక్ట్ , జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్ సి డి సి ), కేంద్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఎం హెచ్ యఫ్ బ్లూ ) మరియు పశుసంవర్ధక & పాల ఉత్పత్తుల శాఖ సంయుక్తంగా మూడు నెలలపాటు నిర్వహించాయి. కర్నూలు మెడికల్ కళాశాలకు ఇది గర్వకారణమైన విజయంగా నిలిచింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com